


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 11 డిసెంబర్ 2025 పేజీలు 11


# ఉద్యమ గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ

## తెలంగాణ ఉధ్యమ సమయంలో స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ : సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దా లనే సంకల్పంతో ఇక్కడికి వచ్చానని,తెలంగాణ గడ్డకు ఒక చైతన్యం-పౌరుషం ఉందని, ఆ చైతన్యం పౌరుషానికి చదువుతో ఏలాంటి పనిలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్ళుతు న్నానని అంటే ఏందుకంత ధైర్యం చేస్తున్నావని నన్ను కొంతమంది అడి గారని,ఉస్మానియా యూనివర్సిటీకి రావాలంటే కావల్సింది ధైర్యంకాదని,అభిమానం కావాలని, గుండెల నిండా అభిమానాన్ని నింపుకుని యూనివర్సిటీ అభివృద్ధికి బాటలు వేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు సి.ఎం. రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో

నాలా నిర్మాణ పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నాలా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. బుధవారం 130 - సుభాష్ నగర్ డివిజన్ గంప బస్తీ నాలా నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనలో భాగంగా నాలా నిర్మాణ పనులను చేపట్టడం ద్వారా మురుగునీరు ప్రవాహం సాఫీగా ఉంటుందని, నాలా ప్రవాహ దిశలో ఆక్రమణలకు గురైన స్థలాలను గుర్తించి అట్టి నిర్మాణాలను తొలగించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ నరసింహ, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, టౌన్ ప్లానింగ్ అధికారులు సురేందర్ రెడ్డి, మధు, జిహెచ్ఎంసి ఏఈ అనురాగ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శివప్రసాద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, శ్రీనివాసరాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, ఆశిక్ అలీ, ఇస్మాయిల్, ప్రసాద్, శంకర్, శ్రీను, దుబాయ్ శ్రీను, దుర్గారావు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ గోదాం ఏర్పాటు అడ్డుకొని తీరుతాం

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనులోని అల్లావుద్దీన్ కోఠిలో జనావాసాల మధ్య జరుగుతున్న గ్యాస్ గోదాం ఏర్పాటును అడ్డుకొని తీరుతామని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఈ మేరకు గోదాం నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలని అధికారులను ఆదేశించారు.నివాసితుల ఫిర్యాదు మేరకు బుధవారం అల్లావుద్దీన్ కోఠిలో పర్యటించిన ఎమ్మెల్యే మాట్లా డుతూ.. అల్లావుద్దీన్ కోఠిలో పేదలు నివసిస్తున్నారని చెప్పారు. నివాసాల మధ్య గ్యాస్ గోదాం నిర్మాణం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు తలెత్తుతాయన్నారు.దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. అయినా ఇండ్ల మధ్యలో గ్యాస్ గోదాం ఏర్పాటుకు ఎలా అనుమతిస్తారని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని..పనులను నిలిపివేసేలా నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.లేదంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మిగతా 2లో



# ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు : డీసీ శశిరేఖ

## ఈ నెల 10 నుండి 16 వరకు, ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరణ






చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ నేపథ్యంలో, ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలు, సూచనలను స్వీకరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ డి. శశిరేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రిలిమి నరీ నోటిఫికేషన్ పై అభ్యం తరాలు తెలిపేందుకు ప్రజలకు పూర్తి సౌకర్యం కల్పించేలా ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యంతర పత్రాలు ఈ నెల 10 నుండి 16 వరకు, ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు చందానగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో స్వీకరించబడనున్నాయని తెలిపారు. ప్రజలు తమ అభ్యంతరాలు, సూచనలను నిర్దిష్ట గడువులోగా సమర్పించాలని కోరారు.

# పురస్కారాలు ప్రదానం..!!




నేషినల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు. సుమారు 50 మందిని సత్కరించారు. ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది. బి. సర్వేందర్ (సంస్థ రాష్ట్ర అధ్యక్షులు) / పోతంశెట్టి నాగేష్(లీగల్ వింగ్ అధ్యక్షులు)/ ఓరుగంటి ఫణికుమార్(లీగల్ ప్యానల్ చైర్మన్) దీపక్ శర్మ(నేషనల్ ఉపాధ్యక్షులు)/ చుక్కా డానియేల్(నేషనల్ ఉపాధక్షులు) డా. మెహతా ( నేషనల్ ప్రెసిడెంట్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్.వేణుమాధవ్ (స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్)/శేక్ మన్సూర్( ఉపాధ్యక్షులు) /డీ. లక్ష్మీ(స్టేట్ ఉమెన్స్ వింగ్ అధ్యక్షులు).. ఈ వేడుకను నిర్వహించారు. ఎమ్మెల్సీ కోదం డరామ్ పురస్కార గ్రహీతలను అభినందించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ వేడుక జరిగింది. : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# హెచ్‌ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరణ, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కోరుతూ వినతి




జీడిమెట్ల మేజర్ న్యూస్ : న్యూఢిల్లీ భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ కార్యాలయంలో బుధవారం లోకసభ సభ్యులు మల్లు రవి, ఈటెల రాజేందర్, హిబి ఇడెన్, కేరళ రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిస్టాస్ ఎంవోఎస్ భూపతి రాజుతో పాటు మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్, కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిసి భారతదేశంలో ఉన్న ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరించాలని, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలాని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం కుమారస్వామి సానుకూలంగా స్పందించి వచ్చే మూడు నెలల్లో దేశంలో ఉన్న ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరణ, ఉద్యోగుల బకాయిలు చెల్లింపునకు కృషి చేస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కమ్రాన్ రిజ్వి, జాయింట్ సెక్రటరీ ప్రేమ్ చాంద్ మౌర్య, డైరెక్టర్ నరేష్ కుమార్ బ్రెష్టన్, హైదరాబాద్ ఎచ్ఎంటి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. శ్రీశైలం, ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఏన్ చారీ, జాయింట్ సెక్రటరీ ఎ. శ్రీహరి, పింజోర్ ఎచ్ఎంటి సంజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ విశాల్ శర్మ, అజ్మీర్ ఎచ్ఎంటి ప్రెసిడెంట్ కైలాష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ గోదాం ఏర్పాటు అడ్డుకొని తీరుతాం

**మొదటి పేజి తరువాయి :**

అనంతరం జిహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ తో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసీ ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరారు. అమీర్ పేట డివిజనులోని రేణుకానగర్ లో ఉన్న గ్యాస్ గోదాంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తీరును వివరించారు. ముందస్తుగానే అనుమతి రద్దు చేస్తే ప్రజలకు,నిర్వాహకులకు ఇబ్బంది ఉండదని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసీ డీసీ శ్రీనివాస్,హైడ్రా అధికారి మోహన్ రావు,టౌన్ ప్లానింగ్ ఏసీపీ సురేశ్,ఏఈ జమీర్, సివిల్ సప్లై అధికారి జ్యోతి,సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,నాయకులు ప్రవీణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,ఖలీల్,కరీంలాలా,ఫాజిల్,రాజేశ్ ముదిరాజ్,అష్రఫ్, ఇబ్రహీం తదితరులున్నారు.

# గన్ పార్క్ స్థూపం వద్ద అమరుడు ఈశ్వరాచారికి బిసినాయకుల కొవ్వొత్తుల నివాళ్లు

## పాల్గొన్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ నగరంలోని అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బిసి నాయకులు అమరుడు ఈశ్వరాచారికి కొవ్వొత్తులతో నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బిసి జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుల సంఘాల జెఎసి చైర్మన్ గణేష్‌చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం లు పాల్గొని బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను పాలకవర్గాలు కల్పించాలన్న ఆకాంక్షతో ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి ప్రాణత్యాగం వృధాకాకూడదని, అమరుడు ఈశ్వరాచారి ఆశయ సాధన కోసం బిసిలంతా ఏకం కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో బిసి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మనిమంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయస్థాయిలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఇక్కడికి వచ్చినని, తెలంగాణ గడ్డకు ఒక చైతన్యం,పౌరుషం ఉందని,ఆ చైతన్యం,పౌరుషానికి చదువుతో పనిలేదని,ఆధిపత్యం చెలాయించాలని చూసిన ప్రతిసారి తెలంగాణలో తిరుగుబాటు మొదలైందని ఆయన గుర్తు చేశారు. కొమురం భీమ్‌నుంచి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,తెలంగాణ ఉద్యమంవరకు ఆధిపత్యంపై పోరాటం కొనసాగిందన్నారు. మన సమస్యలను శాశ్వత పరిష్కారం కావాలంటూ తెలంగాణ సాధనతోనే జరుగుతుందని ఉస్మానియా,కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నడుంబిగించారని, స్వర్గీయ పి.వి. నర్సింహారావు,ఎస్.జైపాల్‌రెడ్డి, జార్జ్‌రెడ్డి,గద్దర్‌లాంటి గొప్ప వ్యక్తులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ ముందు భాగాన నిలిచిందని,తెలంగాణ వస్తే మా తమ్ముళ్లు ఏవరి ఆస్తులు అడుగలేదని,ఫామ్‌హౌస్ అడగలేదని,మా తమ్ముళ్లు స్వేచ్ఛ–సామాజీక న్యాయం,సమాన అవకాశాలు మాత్రమే అడిగారన్నారు. ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ,సామాజీక న్యాయం,సమాన అవకాశాలు అందిస్తున్నామని,పదేళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేశారని,రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానడని అంటున్నారని,అవును నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా .... నేనేం గుంటూరులో చదువుకోలేదని,నాకు గూడుపుఠానీ తెలియదని,నాకు విదేశీ భాష రాకపోవచ్చు,కాని నాకు పేదవాడి మనసు చదవడం వచ్చున్నారు. పేదలకు సంక్షేమం అందేలా పరిపాలన చేయడంవచ్చని,పేదలకు,నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని,చేతనైతే ఆర్ట్స్ కాలేజీకి రమ్మని ఒకాయన గతంలో సవాల్ విసిరాడు,నాకేం ఫామ్ హౌస్‌లు లేవని,నేనేం ప్రజల సొమ్ము దోచుకోలేదన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఆశీర్వదిస్తేనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలబడ్డా,చరిత్ర గుర్తుంచుకునేలా పరిపాలన అందించాలన్నదే తన ఆకాంక్షఅని ఆయన చెప్పారు. రెండేళ్లలో మీరేం చేశారని కొందరు అడుగుతున్నారని,జయ జయహే తెలంగాణ గీతాన్ని తొక్కిపెడితే రాష్ట్ర గీతంగా గుర్తించామని, పదేళ్లు తెలంగాణ తల్లి ఏట్టుంటదో అధికాకంగా గుర్తించలేదని,బహుజనుల తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుని జాతికి అంకితం చేసుకున్నామన్నారు. ఏస్సీ వర్గీకరణచేసి అమలుచేసి,సామాజీక న్యాయం చేశామని, బి.సి.ల లేక్క తేల్చేందుకు కుల గణన చేశామని, కేంద్ర ప్రభుత్వం జనగణనతో కుల గణన చేపట్టే పరిస్థితులను కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం దగ్గర పంచడానికి భూములులేవని, ఉన్నది ఉన్నట్లు చెబితే మమ్మల్ని విమర్శిస్తున్నారని,వాళ్లను నేనే ఒక్కటే అడగదలచుకున్నానని,వందల ఏకరాల్లో ఫామ్ హౌజ్‌లు కట్టుకున్నోళ్లు పదేళ్ళలో దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని ఆయన చెప్పారు. భూమి లేకపోవడం పేదరికం కావచ్చు,కాని చదువు లేకపోవడం వెనుకబాటుతనంమని,విద్య ఒక్కటే వెనకబాటుతనం లేకుండా చేయగలుగుతుందని,ఇప్పుడు విద్య అందుబాటులో ఉందని,కాని నాణ్యమైన విద్య కావాలన్నారు. అందుకే అందరికి నాణ్యమైన విద్యను అందించాలనే ప్రభుత్వం సంకల్పించిందని,విద్య ఒక్కటే మన తలరాతను మార్చి,వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. కుల వివక్షను రూపుమాపి,కులం అడ్డుగోడలను తొలగించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని,యువత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్టీని ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. ఆనంద్ మహీంద్రా చైర్‌పర్సన్‌గా గొప్ప వ్యక్తులను డైరెక్టర్లుగా నియమించి,మీకు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశామని,2036లో ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గొప్ప గొప్ప వ్యక్తులను బోర్డు డైరెక్టర్లుగా నియమించి ,మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ప్రణాళికలు వేస్తున్నామని,డబ్బులు ఉన్న వాళ్లు అంతర్జాతీయ యూనివర్సిటీల్లో చదువుకుంటారని, ఎదలకు ఏదైనా చేయాలన్నదే తన తపనఅని,అందుకే రూ.1000కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని సంకల్పించామన్నారు. ఇంగ్లీషు భాష ఒక కమ్యూనికేషన మాత్రమేఅని, అది నాలెడ్జ్‌కాదని, మనకు నాలెడ్జ్,కమిట్‌మెంట్ ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను చెడగొట్టే అధికారం ఏవరికి లేదని, ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణకు గుండెకాయలాంటిదని, విద్యార్థులు రాజకీయ పార్టీల ఉచ్చులో పడవద్దని,నిబద్ధతో నిరంతరం కష్టపడండి,తప్పకుండా ఫలితం వస్తుందని,మీరంతా డాక్టర్లు,లాయర్లు,ఉన్నతాధికారులు కావాలన్నాదే తన ఆశయంఅని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి,జి. చిన్నారెడ్డి,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,మాజీ ఎం.పి. వి. హనుమంతరావు, ప్రొ. కోదండరామ్, ఉస్మానియా యూనివర్సిటీ వి.సి. కుమార్, ప్రొ. కాశీం, ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,బి.సి. కమీషన్,ఏడ్యుకేషన్ కమీషన్ సభ్యులు,ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా రాజశేఖర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డిని కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమాజ హితం కోరుతు కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు తాము చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలిపారు. సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని అలాంటి వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని జిట్టా రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కార్యవర్గ సభ్యుడు సిద్దార్డ్ పొల్కంలు రాజశేఖర్‌రెడ్డిని శాలువాతో సతకరించారు.

## ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రేజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బీసీ జేఏసీ డిమాండ్ చేసింది. బుధవారం గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ కుందారం గణేష్ చారి, నేతలు మణిమంజరి, బీసీ విద్యార్ధి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ తదితరులు సాయి ఈశ్వర చారి మృతికి సంతాప సూచికంగా కొవ్వతులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధ రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేసారు.

## ఈవెంట్ ..100!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇందిరా ఈవెంట్స్ ఆధ్వర్యంలో సినిగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది.ఆర్గనైజర్ సీత.బాలాజీ కుమార్/విశ్వనాద్ /ప్రసాద్/ పెద్దాడ నాగరాజు/ శోభారాణి /రేఖా/ మౌలాబీ.. పాటలు .ఇందిరా ఈవెంట్స్ 100వ కార్యక్రమం ఇది! దైవజ్ఞశర్మ అతిధిగా హాజరై గాయనీ గాయకులనీ అభినందించారు.మాస్టర్ బాలాజీ/ విశ్వనాద్ ల ప్రోత్సాహాన్ని నిర్వాహకులు కొనియాడారు.

## ఘనంగా బీజేపీ నేత కిరణ్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ ఓబీసీ మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ పి.కిరణ్ కుమార్ (జై శ్రీరాం కిరణ్ )తన జన్మదిన వేడుకను బుధవారం బీజేపీ పార్టీ నాయకుల ఆనం దోత్సాహాల నడుమ ఘనంగా జరుపు కున్నారు. పలువురు నాయకులు ఆయనను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్రరావును ఆయన మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన, స్వీట్ తినిపించి హ్యాపీ బర్త్ డే కిరణ్ అంటూ శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు. శు భాకాంక్షలు తెలిపిన వారిలో ఆయనతో పాటు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జేవీ ఎన్ మంగేష్ కుమార్, సీనియర్ నేత తాడూరు శ్రీనివాస్ ఉన్నారు.

# విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్

- ప్రజలకు మౌలిక సదుపాయాల పెరుగుదల
- పెట్టుబడుల రాకతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి
- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ విస్తరణతో చేరిన కొత్త ప్రాంతాల్లో అభివృద్ధి మరింత వేగం పుంజుకోనుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనకు నిదర్శనమని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజ్, స్ట్రీ?? లైటింగ్, పార్కులు, శానిటేషన్ వంటి మౌలిక వసతుల ఏర్పాటు లో వేగం పుంజు కుంటుద న్నారు. పాలన చేరువ కావడంతో ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.
విస్తరణతో ప్రధానంగా ప్రజలకు చేకూరనున్న ప్రయోజనాలు:
రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల మెరుగుదల గతో పాటు శుభ్రత, వ్యర్థ నిర్వహణలో మెరుగైన సేవలు లభిస్తాయన్నారు. ప్రజలకు రవాణా, కనెక్టివిటీ విస్తరణ మరియు
ప్రజల చెంతకు చేరువ కానున్న పారదర్శక పాలనతో సత్వర సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు.
పెట్టుబడులు పెరగడం ద్వారా భవిష్యత్ అభివృద్ధి అవకాశాలు పెరగడంతోపాటు నగర విస్తరణతో సమగ్ర అభివృద్ధి సాధ్యమై, ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయని ప్రవీణ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా...కాంగ్రెస్ నేత రాము జన్మదిన వేడుక







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సీనియర్ నాయకుడు రాము తన జన్మదిన వేడుకను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందో త్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో రాము జన్మదిన వేడుకలు జరిగాయి.ఆయన చేత మైనంపల్లి కేక్ కట్ చేయించి, తినిపించి హ్యాపీ బర్త్ డే గ్రీటింగ్స్ తెలిపారు. మైనంపల్లితో పాటు అక్కడికి హాజరైన మల్కాజిగిరి సర్కిల్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు, రాము ను కలిసి కేక్ తినిపించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు. అలాగే, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తన కార్యాలయంలో రాము జన్మదిన వేడుకను నిర్వహించారు. ఆయనను పూలబొకే, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో రాము జన్మదిన వేడుకను ఆ కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి, సచిన్, బ్రహ్మయ్య తదితర కాంగ్రెస్ నాయకులు , రామును కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానిం చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, వై.శంకర్, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గోవును ఢీ కొట్టిన రైలు గాయాల పాలైన గోవును ఆసుపత్రికి తరలించిన గో రక్షకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఉప్పర్ గూడ రైల్వే గేటు వద్ద మంగళవారం ఓ గోవును రైలు ఢీ కొట్టింది. రైల్వే గేటు వద్ద మేతకు వెళ్ళిన సమయంలో గోవును వెనుక నుండి ఢీ కొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘట నలో గోవు వెనుక భాగంలోని రెండు కాళ్ళు విరగటంతో అది కదల లేని స్థితిలో గంటల కొద్దీ గేటు పక్కనే పడి ఉంది. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. దారిన వెళు తున్న ఓ ఆటో డ్రైవర్ ఇది గమనించి ఫోన్ ద్వారా గో రక్షకులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, సీనియర్ నాయకుడు బక్క నాగరాజు, మల్కాజిగిరికి చెందిన గోరక్షకులు చిరం జీవి, వంశీ, అవినాష్,రాహుల్ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి సహాయంతో గోమాతను రక్షించి, తీవ్ర గాయాలపాలైన దానిని వైద్య చికిత్స నిమిత్తం రాత్రి 8.30 గంటలకు శంషాబాద్‌లోని బుర్జుగడ్డ మాలో ఉన్న మా సరస్వతి వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కావాలి!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అంబేద్కర్ భావజాలం తో కలసి ఉద్యమాలు చేస్తేనే దళిత క్రైస్తవులు తమ హక్కులు సాధించుకోవడం సాధ్యమవుతుందని దళిత నేత జీ బీ రాజు అన్నాడు.ఆంధ్రలో మిషనరీలు దళితులకు పాఠశాలలు పెట్టి విద్యా వ్యాప్తి చేశారని అన్నారు.అంబేద్కర్ బుద్ధిజం తీసుకుంటే ఆంధ్రలో దళితులు అధికంగా ఇస్లాం లోకి వెళ్లారని కొందరు క్రిస్టియానిటీ తీసుకున్నారని జేబీ రాజు తెలిపారు.తెలంగాణ లో ఆర్య సమాజం మత మార్పిడులను నాడు అడ్డుకుందని మిషనరీల్ వ్యాప్తి కూడా జరగలేదని అన్నారు.క్రిస్టియన్లు ఉద్యమాల బాట పట్టాలని ఫాదర్లు ఇంకా ఈ దారిలోకి రాలేదని ఆయన వాపోయారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు ఆధ్వర్యంలో ఎస్వీ కే లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.స్కైబాబ్ / శ్యాం/ వీరస్వామి/ బి.శంకర్ / బీవీరావు/ ప్రొ. నతానియెల్ / శాంతికుమార్ / పులి కల్పన / కృపాకర్ సాల్మన్ రాజు..ఈ సమావేశంలో పాల్గొన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని నేతలు కోరారు.

**IN THE COURT OF THE HON'BLE I ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS OF RANGAREDDY DISTRICT AT: HAYATHNAGAR.**
O.S. No. 44 OF 2025
BETWEEN:
1) Gayathri Devi Gorantla,W/o. Late Surendra Kumar Hanumantha RaoGorantal 2) NiteshKammili, S/o.K.Rajendra Prasad 3) Parnika Surendra Kumar Gorantla, D/o. LateSurendra Kumar Hanumatha RaoGorantal
...PLAINTIFFS
AND
D1.Rajeswari Gorantla, W/o. Late Hanumantha Rao Gorantla, R/o.Flat No.003, Sunder CHS,Plot No.23, Near fire Brigade Sector, No.3, E,Navi Mumbai, Presently R/o. H.No. 390, 11th Floor, Near MIG BHEL, Patancheru
D4) All Concerned ...DEFENDANTS
To,
ALL CONCERNED
Whereas the above-named Plaintiffs filed the above suit, praying the Hon'ble Court to declare them and Defendant Nos. 1 to 2 as the only legal heirs of Late Surendera Kumar who passed away on 3/09/2020 . and to pass decree in their favor. That the above suit is posted to 24/12/2025 in the captioned court of law for all concerned individuals' appearance at 10:30 A.M. for objections/claims, if any. If no objections are received on the said date, the matter will be decided on merits and according to law.
// BY ORDER OF THE COURT//
M/s. **N.HARI PRASAD,** Advocate
O/o:H.No.3-5-926/13/1,
HayathNagar,Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
O.S.No. 5051 of 2025
Between :
J.Shivarajamma & others
...Plaintiffs.
And
The Tahsildar, Saidabad Mandal, Hyderabad, and All concerned
…Defendants.
Whereas, the above named Plaintiffs filed the above suit for declaring the legal status of the Plaintiffs as only the legal heirs / Status of late Janapala Laxman Rao who died on 18-10-2020. You are hereby take notice summoned to appear before the court in person or through counsel duly instructed and able to answer all such questions on 7thday of January, 2026 at 10.30 a.m, and further you are hereby directed to file Written Statement/Counter from receipt of this notices of your defense, that in default the above case will be decided on merits in your absence according to law.
(By order of the Hon'ble Court)
**K.HARISH KUMAR,**
Advocate.
# Flat No.403, 4th Floor, H.No.17-1-383/89, Ravi Kiran Apartments
Vinay Nagar Colony, Saidabad,
Hyderabad - 500 059.
Cell : 9346494936.

# ఎస్పీఆర్‌హిల్స్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

## – ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య కమిటీ డిమాండ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జీహెచ్ఎంసీ వార్డుల విస్తరణలో భాగంగా రహ్మత్‌నగర్ వార్డును విభజించి ఏర్పాటు చేయనున్న కార్మికనగర్ స్థానంలో ఎస్పీఆర్‌హిల్స్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుదవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన రహ్మత్‌నగర్, కార్మికనగర్ వార్డుల ఏర్పాటు కారణంగా ఎస్పీఆర్‌హిల్స్‌లోని బస్తీలు ముక్కలుగా చీలిపోయే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. 25 బస్తీలు, 80 వెయిల జనాభా, 35 వెయిల ఓటర్లు ఉండే అవకాశం ఉన్న ఎస్పీఆర్‌హిల్స్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని సూచించారు. బస్తీలు ముక్కలుగా విడిపోతే సమస్యలు ఎదురైనప్పుడు ఎక్కడికి వెళ్లాలో తెలియక స్థానిక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిని గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. మేము చేస్తున్న డిమాండ్ కొత్తది ఏమీ కాదు 2009 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం ఎస్పీఆర్‌హిల్స్ డివిజన్ నామకరణం చేసి ఎందుకో రహ్మత్‌నగర్‌ను డివిజన్‌గా ప్రకటించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జేపీ.జ్ఞానేశ్వర్, సంజీవ రావు, వినోద్ కుమార్, ఓర్సు అడువయ్య, ఆండాలు, ఎం.తిరుపతి, యాదయ్య, టీ.రాజు, నందు నాయక్, అంజనేయులు, సుబ్బారావు, శాంతకుమార్, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి సోనియా గాంధీ పెద్ద పీట డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.సోనియా గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని అమీర్ పేట డివిజన్ లో వేడుకలను నిర్వహించారు.పార్టీ స్థానిక కార్యాలయంలో కేక్ కట్ చేశారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను తీర్చిన తల్లి సోనియా గాంధీ అన్నారు.నేడు కాంగ్రెస్ పాలనలో ప్రజలందరికీ మేలు జరిగేలా నాయకత్వాన్ని నడిపిస్తున్నారు అని చెప్పారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సాగడం కీలక పాత్ర వారిదేనని తెలియజేశారు.సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షించారు. కాంగ్రెస్ నాయకుడు రవికిరణ్ మాట్లాడుతూ సోనియమ్మ దారిలోనే కోట నీలిమ పయనిస్తున్నారు అన్నారు.వారి నాయకత్వంలో సనత్ నగర్ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని చెప్పారు.ఇటువంటి చిత్తశుద్ధి గల నాయకులను అందించిన సోనియమ్మ చల్లగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ రాజ్,రవీందర్, సత్యనారాయణ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,భాస్కర్ గుప్తా,అమీర్ పేట డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు రాజరాజేశ్వరి,నాయకులు కృష్ణ కుమార్,కిషన్ సింగ్ తదితరులున్నారు

# సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ఉద్దేశించి మునవర్ జమా ప్రసంగం

అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ మునవర్ జమా సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగానందించారు.ఈ సెషన్‌లో, ఆయన విద్యార్థులను యూపీఎస్సీ ప్రయాణాన్ని కేవలం ఒక పరీక్షగా కాకుండా,పటిష్టమైన, స్పష్టమైన, అచంచలమైన సంకల్పంపై ఆధారపడిన జాతీయ సేవ లక్ష్యంగా చూడాలని కోరారు. వాస్తవ జీవిత అనుభవాలు, విజయవంతమైన ప్రముఖుల ఉదాహరణలు, ఆత్మపరిశీలన, హాస్యం, ఆచరణాత్మక మార్గదర్శకత్వం నుండి తీసుకున్న అంశాలతో,ఆయన అభ్యర్థులలో విశ్వాసాన్ని నింపారు.వారి లక్ష్యాన్ని గుర్తు చేశారు. పుస్తకాలతో కాదు,హృదయపూర్వక నమ్మకంతో విజయం మొదలవుతుందని జమా అన్నారు.లక్ష్యంపై స్పష్టత, బలమైన సంకల్పం,రాణించాలనే అంతర్గత ప్రేరణ లేకుండా ఏ పరీక్షనూ జయించలేము.




అయితే ఒక్కసారి సంకల్పం దృఢంగా మారితే, ప్రతి తలుపు తెరవడం ప్రారంభమవుతుంది." అని వివరించారు.

# ఎమ్మెల్యే వివేకానంద్‌ని సత్కరించిన తత్వమసి సేవా సమాజం కమిటీ సభ్యులు





కొంపల్లి మేజర్ న్యూస్ : తత్వమసి సేవా సమాజం కమిటీ సభ్యులు బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి సుచిత్ర చౌరస్తాలో నిర్వహించిన 18 పడుల మహా పడిపూజ విజయవంతంలో పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహా పడిపూజ కార్యక్రమం విజయవంతంలో నా సహాయ సహకారాలతో పాటు తత్వమసి సేవా సమాజ సభ్యుల సమన్వయం వల్లనే మహా పడిపూజ దిగ్విజయం అయ్యిందని అన్నారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, జయరాం, రమేష్, వెంకటేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ఏది! మల్లు లక్ష్మి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గౌరవంగా జీవించే హక్కు ఉపాధి భద్రత మహిళలకు కావాలని మల్లు లక్ష్మి ( ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) కోరారు .వీ ఎస్ టీ నుండి ఎస్వీకే వరకు ఐ ద్వా ర్యాలీ నిర్వహించారు. లక్ష్మమ్మ పద్మ స్వర్ణ లత షబానా బేగం మంగ విమల కవిత ఈ ర్యాలీ లో పాల్గొన్నారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించి కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ తాండా –2లో దాదాపు 2 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న ప్రధాన రహదారి సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని ప్రతిబస్తీ, ప్రతి కాలనీలో మౌలిక వసతులను కల్పించి కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని అన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ లోని ప్రతి బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కుమారుడు కన్నె స్వామి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, శంకర్ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నాయకులు బెస్సింగ్ నాయక్, జగన్ నాయక్, రవీందర్ నాయక్, ప్రవీణ్ నాయక్, రవీందర్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోలన్ నర్సింహా రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ నర్సింహా రెడ్డి (లీడర్) జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి నివాసంలో పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కను బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ సర్పంచ్ ప్రమీల సాయిలు యాదవ్, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వైస్ ఛైర్మెన్ కోలన్ రాజ్ మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు కోలన్ సురేందర్ రెడ్డి, మేకల నర్సింహా తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

బోయిన్‌పల్లిలో జోరుగా అక్రమ నిర్మాణాలు చూసి చూడనట్టుగా వివరిస్తున్న

# కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు

**ప్రభుత్వ ఇచ్చే జీతాలు కాకుండా అక్రమ నిర్మాణాల దగ్గర అవినీతికి పాల్పడుతున్న కూకట్‌పల్లి టౌన్ ప్లాన్ అధికారులు**




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : అధికారుల అండతో యదేచ్ఛగా అక్రమ నిర్మాణం పాత ఇంటి పై కొత్త నిర్మాణం రెసిడెన్షియల్ ని కమర్షియల్ గా చేసిన వైనం చూసి చూడనట్టుగా వివరిస్తున్న అధికారులు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో గల వుడ్ భేరి హై స్కూల్ పక్కనున్నటువంటి పాత భవనంపై పునర్నిర్మాణం ఈ నిర్మాణానికి జిహెచ్ఎంసి అధికారులు పర్మిషన్ ఎలా ఇచ్చారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు 30 ఏళ్ళు 35 ఏళ్లు ఉన్నటువంటి ఈ పాత ఇంటి పై పున నిర్మాణం చేపడితే రేపు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరూ బాధ్యులు అదే కాకుండా గోడలను తొలగించి పూర్తిగా కమర్షియల్ గా ఏర్పాటు చేసినటువంటి వైనం ఉన్న చిన్న గల్లీలో కమర్షియల్ ఏర్పాటు చేస్తే పార్కింగ్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది అధికారులు ఇప్పటికైనా దీనిపై దృష్టి పెట్టి ఈ భవనం పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## కూకట్‌పల్లి సేవకుడిపై బురద జల్లడం కవితకు తగదు : అభిలాష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యే అయిన తరువాత నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం అని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని అభిలాష్ రావు అన్నారు. ఓ సమావేశంలో అభిలాష్ రావు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా కాకుండా నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే సేవకుడిగా నిలిచారు అని అన్నారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటైన కూకట్‌పల్లిలో రోడ్ల విస్తరణ, తాగునీటి సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేసిన కృషిని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు అని అన్నారు.
ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు విన్న నాయకుడు ఆయన.. వరుసగా ఎన్నికలలో ప్రజల మద్దతు పొంది విజయం సాధించడమే ఆయన నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలిపారు.
ఏమాత్రం అవినీతి ఉన్నా ప్రజలు ఆయనను ఎప్పుడో తిరస్కరించి ఉండేవారు. ప్రజా మద్దతు ముందు కవిత గారి నిందలు నిలబడవు... మీరు పార్లమెంటు సభ్యురాలిగా లేదా ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు, మీ నియోజకవర్గంలో ఎన్ని రోజులు ప్రజలకు అందుబాటులో ఉన్నారు?
ఈరోజు మా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి వీధుల్లో నడిచి పనిచేస్తే, మీరు కేవలం ఢిల్లీ గుమ్మంలో నిలబడి రాజకీయం చేశారని మండిపడ్డారు.నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం ఆపి, ప్రజా సేవకు అంకితమైన నాయకులపై బురద జల్లడం మానుకోండి అని అన్నారు.

## బెల్లి లలిత జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలి

▶▶ బెల్లి లలిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలి ▶▶ యాదవ జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

▶▶ ఎల్బీనగర్ చౌరస్తాలో బెల్లి లలిత విగ్రహానికి భూమి పూజ చేసిన యాదవ జె.ఎ.సి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమలిదశ తెలంగాణ ఉద్యమ కారులు బెల్లి లలిత జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని యాదవ జె.ఎ. సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎల్బీనగర్ చౌరస్తాలో బెల్లి లలిత విగ్రహం ఏర్పాటు కోసం యాదవ జెఎసి వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్, జె.ఎ.సి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉపేంద్ర యాదవ్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ కోసం బెల్లి లలిత అనేక పోరాటాలు చేసిందన్నారు. అగ్రవర్ణాలు రాజకీయ కుట్రలతో బెల్లి లలితను 17 ముక్కలుగా నరికి చంపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్లి లలిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు బెలి లలిత పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కెవి గౌడ్, రాఘురామ్‌నేత, శ్రీనివాస్, పాపన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదితలల అసురుడు పోస్టర్ ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : పదితలల అసురుడు చిత్రం పోస్టర్ ఆవిష్కరణ సభ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కారుణ్య శ్రేయాస్ ఫిల్మ్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కళారత్న డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శతచిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కథలో బలముంటే చిన్న చిత్రాలను కూడా ప్రేక్షకులు ఎక్కువగా ఆదరిస్తారని తెలిపారు. నరసింహారావు తన కుమారుణ్ణి హీరోగా పెట్టి పది తలలు అసురుడు పేరుతో సినిమా తీయడం గొప్ప సాహసమన్నారు. ఈ చిత్రంలో యశ్వంత్ చక్కగా నటించారని దర్శకుడు ఊర శ్రీను చిత్రాన్ని మంచి సాంకేతిక విలువలతో తెరకెక్కించారన్నారు. కుటుంబ సభ్యుల ఆసక్తి మేరకే ఖర్చుకు వెనుదీయకుండా కమిట్ మెంట్ తో చిత్రాన్ని నిర్మించానని నిర్మాత నరసింహారావు అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, డా.ప్రకాశ్, నటుడు దుగ్గిరాజు, కవయిత్రి డా.రాధా కుసుమ, చిత్రం హీరో యశ్వంత్ , హీరోయిన్స్ ఆరుషి, అర్జూ, పాటల రచయిత బిక్కికృష్ణ, మాటల రచయిత డి.వెంకట్, చిత్రకథారచయిత్రి కె.సుష్మా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాకారులను, కవులను, నటీనటులను ఘనంగా సన్మానించారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న భీష్మ ఓం ప్రకాష్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గన్ ఫౌండ్రీ డివిజన్ కు చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్ కు బెస్ట్ సోషల్ సర్వీస్, పొలిటికల్ సర్వీస్ అవార్డు ప్రధానం చేశారు. బుధవారం బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంస్థ నేషనల్ చైర్మన్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ నేతృత్వంలో ప్రపంచ మానవ హక్కుల దినం 2025 ను పురస్కరించుకొని ఈ అవార్డ్స్ అందజేశారు. అవార్డు అందుకున్న అనంతరం ఓం ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తన సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేసిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు ప్రజల పట్ల తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.

## ప్రపంచ స్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీ : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టనుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మిట్ అద్భుతమైన విజయం సాధించిందన్నారు. దేశ,విదేశాలకు చెందిన కంపెనీలు రూ.5.75 లక్షల కోట్ల విలువలైన పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాయని వెల్లడించారు.ఈ పెట్టుబడుల ద్వారా 13 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. పెట్టుబడుల్లో భారత్ ఫ్యూచర్ సిటీ కీలకమైన ప్రాజెక్టుగా నిలిచిందన్నారు.ఈ ప్రాజెక్టును 13,500 ఎకరాల విస్తీర్ణంలో జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారన్నారు. ఈ ప్రాజెక్టులో భాగమైన సంస్థల ద్వారా ఏకంగా 13 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ భవిష్యత్ నగరంలో దాదాపు 9 లక్షల జనాభాకు సరిపోయేలా గృహ నిర్మాణం జరగనుందన్నారు. అత్యాధునిక డేటా సెంటర్ల కోసం 400 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించనున్నట్లు తెలిపారు. అద్భుతమైన ఆర్కిటెక్చర్, అర్బన్ ఫారెస్టులు ఈ సిటీకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నట్టు తెలియజేశారు. సమ్మిట్ లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్ ఆవిష్కరించారన్నారు. 2047 నాటికి భారత్ వందేళ్లు పూర్తి చేసుకుంటుందని నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సమ్మిట్ విజయవంతంలో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## సమయానికి వైద్యం అందక గర్భిణీ మృతి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనంలో 5 నెలల గర్భిణీ వైద్యు ల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నందనవనం బస్తీలో నివసించే అశ్విని (23)కు ప్రాథమిక గర్భ పరీక్షలు, ఐరన్/కాల్షియం మందులు వంటి సేవలు సమయానికి అందలేదు. 2రోజుల క్రితం అకస్మాత్తుగా ఆరోగ్య పరిస్థితి దిగజారడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఏరియా హాస్పిటల్కు తీసుకెళ్లేసరికి, డాక్టర్లు ఆమె మృతి చెందినట్లు తెలిపారు.
నందనవనం ఘటనపై బిజెపి నాయకుల ఆగ్రహం...నందనవనంలో 5 నెలల గర్భిణీ నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన ఘటనపై హస్తినాపురం బిజెపి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బస్తీ ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా హస్తినాపురంలో శాశ్వత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనకు బాధ్యులైన వారిపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# దేవరుప్పుల కుమార్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పుల కుమార్ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం దేవరుప్పుల కుమార్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును గుర్తుపె ట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం , దేవరుప్పుల బాలకృష్ణ , దేవరుప్పుల విజయ్ కుమార్, గడ్డమీద సత్యనారాయణ,మనోజ్ యాదవ్, కనకటి మల్లేష్ గౌడ్, తందు అంజయ్య గౌడ్, దేవేందర్, కొండ హంశారామ్ , ఉప్పు శేఖర్, ఆర్టీసీ రాములు, పయ్యావుల సత్తయ్య, ఎరుకల అంజయ్య గౌడ్, నక్క రమేష్ ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన భవనం అభివృద్ధి పనులు ప్రారంభం

### మాల ధారణ స్వాములకు అసౌకర్యం కలగకూడదన్నదే మా సంకల్పం

### – ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయంలో గల అన్నదాన సత్రం భవనం అభివృద్ధి పనులను పలు అయ్యప్ప దీక్ష ధారణ వారితో కలిసి ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం నిత్యం వందల సంఖ్యలో దీక్ష ధారణ స్వాములకు అన్న ప్రసాదం అందజేయాలంటే ప్రస్థుతం ఉన్న భవనం సరిపోక కొంత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందులో భాగంగా అన్నదాన సత్రం భవనంలో మొదటి అంతస్తు నిర్మించి అయ్యప్ప, భవాని దీక్షలు స్వీకరిస్తున్న వారికి మరికొంత సౌకర్యం కల్పించాలని ఆలయ కమిటీ ఈ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని పేర్కొంటు భక్తులకు, దీక్షలు తీసుకుంటున్న స్వాములకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్న సంకల్పముతో చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులకు దాతలు తమ సహకారం అంధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ , కాశి రావు, విజయ్, సత్యనారాయణ, తివారి, నాగరాజు, సోమేష్ , సంజీవ రెడ్డి,.బెల్లం కొండ సురేష్ , లోధ రాజు, పూజారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీహెచ్ఈఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.కవిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ,గచ్చిబౌలి నుండి రాజనీతి శాస్త్ర విభాగం ఆచార్యులు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కులు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడిక పై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 1948 డిసెంబర్ 10వ తేదీన 423(%×%) మానవ హక్కులపై తీర్మానానికి ఆమోదం తెలిపింది. అప్పటినుండి ప్రపంచ దేశాలన్నీ డిసెంబరు 10 నాడు మానవ హక్కుల దినోత్సవాన్ని పాటించడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సోమరాజు ఎస్.వి యూనివర్సిటీ తిరుపతి, అధ్యాపకులు మహమ్మద్ యూనస్, సయ్యద్ మక్సూద్, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, జనార్ధన్, పాలం శ్రీను, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ పిఏ నగర్‌లో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

### ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పిఏ నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వం అని, మనలోని దుర్గుణాలను విడిచిపెట్టి సన్మార్గం వైపు నడిపించేదే అయ్యప్ప దీక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు రామచంద్ర, యశ్వంత్, రాహుల్ తో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మనస్తాపం చెంది చనిపోవాలనుకున్న యువకుడిని కాపాడిన చిలకలగూడా పోలీసులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఇతని పేరు మధు మెట్టుగూడలో ఉంటాడు. ఇతను సూసైడ్ చేసుకుంటానని చేసుకున్న ఫోటో సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో వాళ్లు గమనించి అతని లొకేషన్ ఫోన్ నెంబర్ వెంటనే కార 2 చిలకలగూడకు పంపించగా వెంటనే, లొకేషన్‌కు వెళ్లి అతని రక్షించిన పోలీసులు. ప్రేమించిన అమ్మాయి వేరే వ్యక్తితో పెళ్లయినందుకు మనస్థాపంతో చనిపోవాలని అనుకున్నాడు. కార్ 2 సిబ్బది అయిన కానిస్టేబుల్ సైదులు దీపక్ కుమార్ సకాలంలో వెళ్లి అతని రక్షించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి బంధువులకు అప్పగించడం జరిగింది. ఈ సంఘటన సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సీఐ అనుదీప్, సెక్టార్ అడ్మిన్ ఎస్సై రవికుమార్ అభినందనలు తెలిపారు.

## గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ స్పోర్ట్స్ మానియా -2025 ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి స్టేడియంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్పోర్ట్స్ మానియా %-% 2025" కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఎంఈఓ వెంకటయ్య లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ టగ్ ఆఫ్ వార్, త్రోబాల్, ఖోఖో, క్రికెట్, రన్నింగ్ వంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పిల్లల సమగ్రాభివృద్ధికి క్రీడల ప్రాముఖ్యత అపారమైంది, చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, స్పోర్ట్స్ మానియా%-%2025 చీఫ్ అడ్వైసర్ లయన్ డా. వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు పవన్ కుమార్, సెక్రటరీ పి. త్రిమూర్తులు, కోశాధికారి సలీం, కన్వీనర్ ఎన్.ఎస్.రావు, కో-కన్వీనర్ నరేంద్ర బాబు, %ు=ాజుహీూ% స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ ఎన్. రెడ్డి, సెక్రటరీ అనిల్ కుమార్, రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# శైలజా పాటల విభావరి!!



ఆర్.శైలజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ సినీ సంగీత విభావరి నిర్వహించారు. త్యాగరాయ గానసభలో ఘంటసాల 103 వ జయంతి 3 రోజులపాటు నిర్వహిం చారు. టీ. గోవింద రావు ఈ వేడుకను సమన్వయము చేశారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# తెలంగాణలో భారీ పారిశ్రామిక పెట్టుబడి సుమధుర గ్రూప్‌తో రూ.600 కోట్ల ఒప్పందం



ఖైరతాబాద్ మేజర న్యూస్ : తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. దక్షిణ భారతదేశంలో పేరొందిన రియల్ ఎస్టేట్ డెవలపర్ సుమధుర గ్రూప్, భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కింద వచ్చే రెండేళ్లలో రూ.600 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో 100 ఎకరాల విస్తీర్ణంలో గ్రేడ్ ఏ ఇండస్ట్రియల్ అండ్ వేర్‌హౌసింగ్ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్ట్ అనుగుణంగా ఉండడం విశేషం. ఈ పార్క్‌ను గ్లోబల్ తయారీ సంస్థల అవసరాలకు తగ్గట్టు అత్యాధునిక మౌలిక వసతులతో రూపొందించనున్నారు. ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఫార్మాస్యూటికల్, ఈ-కామర్స్ వంటి రంగాలకు ప్లగ్-అండ్-ప్లే యూనిట్లు, స్కేలబుల్ మాన్యుఫాక్చరింగ్ బ్లాక్స్, ప్రత్యేక లాజిస్టిక్స్ జోన్లు అందుబాటులోకి రానున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరిస్తూ పర్యావరణ అనుకూలత, ఆపరేషనల్ సామర్థ్యం, యుటిలిటీ రెడినెస్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా తదుపరి రెండేళ్లలో సుమారు 8,000 ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అంచనా. ఈ సందర్భంగా సుమధుర గ్రూప్ వైస్ ఛైర్మన్ రామారావు కలకుంట్ల మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి మౌలిక వసతులే స్థిర పారిశ్రామిక మార్పుకు పునాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రగతిశీల విధానాలకు అనుగుణంగా ఈ పెట్టుబడి ఉన్నత విలువ గల పరిశ్రమలను ఆకర్షించి, వేలాది ఉద్యోగాలతో పాటు ఆర్థిక వృద్ధికి బలమైన దోహదం చేస్తుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చాలన్న రాష్ట్ర లక్ష్యానికి తమ ప్రాజెక్ట్ నేరుగా తోడ్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. సుమధుర గ్రూప్ వైస్-ప్రెసిడెంట్ (ఇండస్ట్రియల్ అండ్ వేర్‌హౌసింగ్) వంశీ కారంగుల మాట్లాడుతూ, గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్‌కు తెలంగాణ ప్రాధాన్య గమ్యస్థానంగా ఎదుగుతున్న పరిస్థితుల్లో ఈ ఎంవోయూ తమకు కీలక అవకాశమన్నారు. రాష్ట్రంలో ఉన్న బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్, కేంద్ర అనుసంధానాలు, కార్గో మౌలిక వసతులు పెట్టుబడిదారులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉన్నత విలువ గల ఉద్యోగాల సృష్టి మరింత వేగం పుంజుకోనుండగా, ప్రపంచ స్థాయి పారిశ్రామిక మరియు లాజిస్టిక్స్ హబ్‌గా తెలంగాణ ఎదగాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత దగ్గరవుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# హయత్ నగర్ డిగ్రీ కళాశాలలో "అంతర్జాతీయ మానవ హక్కులపై అవగాహన సదస్సు"

హయత్? నగర్?, మేజర్? న్యూస్? - అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హాయత్ నగర్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "మానవ హక్కుల పై అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ మానవ హక్కులు అనేవి మానవ మనుగడకు ప్రాథమిక అవసరాలు అని కానీ అవి నేడు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నందున, ముఖ్యంగా విద్యార్థులు మానవ హక్కులపై అవగాహన పెంచుకొని తమ హక్కులతో పాటుగా ఇతరుల హక్కులు, బాధ్యతలను గుర్తుగ్గేలని పిలుపునిచ్చారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ వి. నాగరాజ్ యాదవ్ ముఖ్య వక్తగా మాట్లాడుతూ మానవ ప్రపంచంలో మానవ హక్కుల మునగడ ప్రశ్నార్థకంగా మారింది. కావున విద్యార్థులు తమ తమ ఆరోగ్యం, ఆహారం, గృహ సదుపాయాలతో పాటుగా జ్ఞానంను అందించే చదువును కూడా మానవ హక్కుగా చేర్చాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీపతి నాయుడు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ మధు ధర్మపురి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్




బి. నరసింహ, ఉష కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, గార్లు మాట్లాడుతూ మానవ హక్కుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత , కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది,డాక్టర్ నరసింహ, డాక్టర్ శేఖర్, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ మల్లేష్ గౌడ్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చంద్రమోహన్, అతిథి అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సి.సి.ఎస్.ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌ను కలిసి ఘనంగా సత్కరించిన విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విశ్వ బ్రాహ్మణ,విశ్వ కర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్‌మోహన్,సీనియర్ అడ్వకేట్ వేణుగోపాల కృష్ణలు బుధవారం సాయంత్రం బషీర్‌బాగ్‌లోని పాత నగర పోలీస్ కమీషనరేట్‌లోని సి.సి.ఎస్. సాహితీ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌ను ప్రత్యేకంగాకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర పుస్తకాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ విధి నిర్వహణలో తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలనుంచి ప్రత్యేక ఆదరణను పొందుతారని,అదేవిధంగా స్నేహ బంధంలోకూడా ఏమాత్రం తేడా లేకుండా స్నేహబంధానికి పెద్దపీటం వేసి గౌరవించడం ఆయనలోనున్న ప్రత్యేకతలన్నారు. ఆపదలోనున్న వారికి ఏప్పటికి అపద్భంధువుగా నిలిచి,వారి కష్టాలను తొలగించేంచి మానవత్వాన్ని చాటిచెబుతుంటారని వారు కొనియాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం,మంచి తనానికి మారుపేరుగా నిలిచి,తనవద్దకు వచ్చిన ఆత్మీయులు,స్నేహితులు,బంధు,మిత్రులను ఎంతో ఆప్యాయతగా పలకరించి, వారి ఆదరణను చూరగొంటున్న గొప్ప మానవతావాది కె.ఎం. కిరణ్‌కుమార్ అని వారు ప్రశంసల వర్షం కురిపించారు. కె.ఎం. కిరణ్‌కుమార్‌ను అభిమానించే ఆత్మీయులు,స్నేహితులు దేశ వ్యాప్తంగానేగాకుండా పలు దేశాల్లోసైతం ఆయనను అభిమానించే ఆత్మీయులు,ఆప్త మిత్రులనుంచి ఎంతో ఆదరణను చూరగొంటున్న ఘనత కె.ఎం. కిరణ్‌కుమార్‌కే దక్కిందన్నారు.

# డీలిమిటేషన్‌తో హైదరాబాద్ మరింత రైజింగ్ -దేవరింటి మస్తాన్‌రెడ్డి

అల్లాపూర్,మేజర్‌న్యూస్ః గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌ను 300 డివిజన్లకు విస్తరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కూకట్‌పల్లి నియోజకవర్గం గాయత్రినగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని 15 డివిజన్లు చేయడంతో,టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు బండి రమేష్ గారి సారథ్యంలో మరింత వేగంగా అభివృద్ధి జరుగుతుందని, గతంతో ఇష్టానురీతిగా చేసిన వార్డులతో పాలన ఎంతో అధ్వాన్నంగా సాగిందన్నారు. అల్లాపూర్ డివిజన్‌ను రెండుగా చేసి,గాయత్రినగర్ డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేసినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తంచేశారు. బండి రమేష్ నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, గాయత్రినగర్ డివిజన్‌లోకూడ మూడు రంగుల జెండా ఏగురవేయడం ఖాయమని మస్తాన్‌రెడ్డి ధీమాను వ్యక్తంచేశారు.



# హైదరాబాద్ మరో మెగా క్రీడా సంబరానికి సిద్ధం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరం మరో ప్రతిష్ఠాత్మక జాతీయ క్రీడా ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. 48 సంవత్సరాల విరామం తర్వాత 45వ ఎన్ టి పి సి సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్%-%2025 ఈ నెల 11 నుంచి 18 వరకు బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ఆర్చరీ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ పోటీలు హైదరాబాద్ క్రీడా ఖ్యాతిని మరోసారి చాటనున్నాయి. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి. రాజు, ప్రధాన కార్యదర్శి పి. అరవింద్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇంత భారీ స్థాయి జాతీయ ఆర్చరీ పోటీలు హైదరాబాద్‌లో జరగడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఒలింపిక్ పతకాల దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న కృషిలో ఆర్చరీ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 43 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మొత్తం 971 మంది పురుషులు, మహిళా ఆర్చర్లు పాల్గొననున్నారు. రీకర్వ్, కంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీపడటం ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విలేకరుల సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్విన్‌రావ్, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పుట్టా శంకరయ్య, కాంపిటీషన్ డైరెక్టర్ పైయా బి. వార్ నోంగబ్రీ, జ్యూరీ సభ్యుడు డాక్టర్ జోరీస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఛాంపియన్‌షిప్ మాత్రమే కాకుండా భారత ఆర్చరీ చరిత్రలో ఓ మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. కొత్త ప్రతిభను వెలికితీయడం, గ్రామీణ-గిరిజన యువతను ప్రోత్సహించడం, 2028 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకొని శక్తివంతమైన భారత జట్టును నిర్మించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ప్రాచీన యోధ సంప్రదాయాల నుంచే పుట్టిన భారత ఆర్చరీ, 1973లో ఢిల్లీలో తొలి సీనియర్ నేషనల్స్‌తో ఆధునిక క్రీడారూపం దాల్చింది. 1980ల తర్వాత భారత ఆర్చర్లు అంతర్జాతీయ వేదికలపై సత్తాచాటుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారు. 2028 ఒలింపిక్స్‌లో కంపౌండ్ ఆర్చరీ చేరికతో భారత క్రీడాకారులకు కొత్త అవకాశాలు మెండుగా లభించనున్నాయి. లింబా రామ్, దోలా బెనర్జీ, దీపికా కుమారి, తరుణ్‌దీప్ రాయ్ లాంటి లెజెండ్స్ అందించిన గౌరవాన్ని కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ఒలింపియన్లు బొమ్మదేవర ధీరజ్, వి. ప్రణీతతో పాటు ప్రపంచ స్థాయి ఛాంపియన్లు జ్యోతి సురేఖ లాంటి క్రీడాకారులు దేశానికి కీర్తి తెచ్చారు. ఖమ్మం జిల్లాను కేంద్రంగా చేసుకుని ఎన్నో అంతర్జాతీయ స్థాయి ఆర్చర్లు వెలుగులోకి రావడం ఈ క్రీడకు రాష్ట్రంలో ఉన్న బలమైన పునాదిని ప్రతిబింబిస్తోంది. మొత్తంగా, హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ క్రీడాభిమానులకు కన్నుల పండుగగా మారడమే కాకుండా, భారత ఆర్చరీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయనుందని క్రీడావర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# టాటా హిటాచీ 'రిలైబుల్ ఆరెంజ్' శక్తి ఆవిష్కరణ




జూబ్లిహిల్స్, మేజర్ న్యూస్: భారత్‌లో ప్రముఖ నిర్మాణ యంత్రాల తయారీదారులలో ఒకరైన టాటా హిటాచీ, సౌత్ ఏషియాలో అత్యంత పెద్ద కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఎగ్జిబిషన్ అయిన ఎక్స్కాన్ 2025లో, "రిలైబుల్ ఆరెంజ్" థీమ్‌తో తన ప్యావిలియన్‌ను అధికారికంగా ప్రారంభించింది.హిటాచీ కన్‌స్ట్రక్షన్ మెషినరీ, జపాన్‌కు చెందిన రెప్రెజెంటేటివ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సి ఓ ఓ మసపుమి సెంజాకి ఎక్స్కాన్ 2025లో టాటా హిటాచీ ప్యావిలియన్‌ను ప్రారంభించారు. ఆయన హాజరు, భారత మౌలిక సదుపాయాల వృద్ధి కథపై పునరంకితభావాన్ని సూచించడమే కాకుండా, 4 దశాబ్దాలకు పైగా టాటా హిటాచీకి హెచ్ సి ఏం అందిస్తున్న మద్దతును కూడా గుర్తుచేసింది. అలాగే భారతదేశం, హిటాచీ కన్‌స్ట్రక్షన్ మెషినరీ జపాన్ గ్లోబల్ గ్రోత్ స్ట్రాటజీలో కీలక పాత్రను పోషిస్తున్నదని కూడా ఇది సూచించింది. టాటా హిటాచీ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సింగ్ మాట్లాడుతూ,"మా కస్టమర్-సెంట్రిక్ తత్వం, మా సిబ్బంది, మా ప్రక్రియలు 60ఏళ్లకు పైగా ప్రయాణంలో మాకు బలమయ్యాయి. ఇవే భారతదేశంలో అతిపెద్ద కస్టమర్-ఫేసింగ్ నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని నిర్మించడానికి మాకు సహాయపడ్డాయి." అని చెప్పారు. ఎక్స్కాన్ 2025లో పాల్గొనడం గురించి సింగ్ మాట్లాడుతూ

"ఎక్స్కాన్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ పరిశ్రమకు అత్యంత ముఖ్యమైన వేదికగా నిలిచింది. ఈసారి 'రిలైబుల్ ఆరెంజ్' థీమ్‌తో మా విస్తరించిన పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించడం పట్ల మేము గర్వపడుతున్నాము. ఎక్స్కాన్ 2025లో టాటా హిటాచీ పాల్గొనడం, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ పరిశ్రమ భవిష్యత్‌ను ఆవిష్కరించే దిశగాఆవిష్కరణ, సస్టైనబిలిటీ, విశ్వసనీయత, కస్టమర్-సెంట్రిక్ తత్వాలతో కూడిన తమ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# ఆత్మవిశ్వాసం ఉంటే దివ్యాంగులు దేనిలోనైనా రాణిస్తారు

**• జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త • దివ్యాంగుల ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఉంటే ఏ రంగంలోనైనా రాణించగలరని మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త అన్నారు. అంతర్జా తీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మహిళ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా సైలెంట్ వాల్డ్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలల్లో విజేతలకు బుధవారం సర్టిఫికెట్ మెమెంటో ప్రధానం చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త చేతులు మీదగా రన్నింగ్ రేస్ (కర్రలపై నడిచే వారికి నిర్వహించిన) పోటీలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ కు ప్రథమ బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె, ఆయనకు శాలువా కప్పి సర్టిఫికెట్, మెమెంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిడబ్ల్యూసీ అధికారి శారద, ఇతర అధికారులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే అరకపూడి గాంధీ**



చందానగర్,మేజర్ న్యూస్ : ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని ఏజీ చర్చిలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా ప్రారంభించారు.అనంతరం కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జీసస్ ఆశీర్వాదం ప్రతి ఒక్కరి పై ఉండాలని, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైకుంఠధామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని వైకుంఠధామంలో మౌలిక వసతుల కల్పనపై బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫర్ ఏ బెటర్ సొసైటీ సభ్యులు వైకుంఠధామంలో కనీస వసతులు కల్పించకుండా కొందరు వ్యక్తులు వైకుంఠధామం అభివృద్ధి కమిటీ పేరిట వైకుంఠధామాన్ని ఎటువంటి అభివృద్ధి చేయకపోగా, అక్రమ చికెన్ వేస్టేజ్ డంపింగ్ యార్డ్ గా వైకుంఠధామాన్ని మారుస్తున్నారని ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ దామం అనేది ప్రతి వ్యక్తి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ అని, అలాంటి వైకుంఠధామంలో మౌలిక వసతులకు తక్షణమే నిధులు కేటాయించాలన్నారు. స్నానపు గదులు, నీటి సరఫరాతో పాటు బోర్ మోటార్ ను బిగించి పరిశుభ్రంగా ఉంచాలని, అదే విధంగా వైకుంఠధామం ప్రవేశ ద్వారం వద్ద శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వైకుంఠధామం లో చికెన్ వేస్టేజ్ డంపింగ్ కు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వెంటనే వారిపై క్రిమినల్ కేసుల నమోదు చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డివిజన్ అధ్యక్షులు ఉప్పు జశ్వంత్, శ్రీకర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పితా ప్రకాష్, నాయకులు విజయ్ కుమార్, వై. ఎస్, రిషి, సాయికుమార్, నారాయణ గుప్తా, లలితా రెడ్డి, ఉప్పు శిల్ప, కాలనీవాసులు మోహన్ రెడ్డి, భరద్వాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉన్నచోట విజయాలు వరిస్తాయి



హయత్? నగర్?, మేజర్? న్యూస్?%-% పట్టుదల ఉంటే విజయాలు వరిస్తాయని జీహెచ్? ఎంసీ డిప్యూటీ ఫ్లోర్? లీడర్?, మన్సూరాబాద్? డివిజన్? కార్పొరేట్? కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మన్సూరాబాద్ ప్రతిభకు కొత్త గుర్తింపని శివాజీ క్రికెట్ కోచింగ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ప్రతిభావంతురాలు మన్సూరాబాద్ నివాసి నల్ల క్రాంతి రెడ్డి, ప్రతిష్ఠాత్మక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం ముంబై ఇండియన్స్ టీమ్‌లో ఎంపిక కావడం మన ప్రాంతం మొత్తం గర్వపడే సంఘటనగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని కాస్మోపాలిటన్ కాలనీలోని కార్పొరేటర్ మహిళా క్రికెటర్ క్రాంతి రెడ్డికి మిఠాయిలు తినిపించి ప్రత్యేక సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాజీ క్రికెట్ కోచింగ్ అకాడమీ కోచ్ శివకుమార్ గౌడ్, గుర్రం తిరుమల్ రెడ్డి, మహిళా క్రికెటర్ తల్లి రాణి పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళాకు విశేష స్పందన

## – దూరప్రాంతాలో లభ్యమయ్యే వస్త్రాలు, వస్తువులు అందుబాటులో



ఎర్రగడ్డ.. మేజర్‌న్యూస్... మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో డిసెంబర్ 5న ప్రారంభం అయిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ మరియు హ్యాండీ క్రాఫ్ట్ మేళాకు ప్రజల్లోంచి విశేష స్పందన లభిస్తుంది.ప్రతీ సంవత్సరాం ఏర్పాటు చేసే ఈ ఎగ్జిబీషన్‌లో మన దేశ సాంప్రదాయం ఉట్టిపడేలా ఇతర రాష్ట్రాల్లో లభ్యమయ్యే వస్త్రాలు, ఆట వస్తువలును అలాగే 1 గ్రాం గోల్డ్ జ్యూవెలరీ దూరప్రాంతాల్లో తాయారు అవుతున్న చీరలు, కొండపల్లి టాయ్స్‌లను నిర్వాహికులు అలీ ఈ మేళాలో ప్రదర్శనకు ఉంచి అందరికి అందుబాటు ధరలలో విక్రయానికి ఏర్పాటు చేశారు. మహిళలకు అత్యంత ఇష్టమైన మంగళగిరి, భాగల్‌పూర్, కాంతా వర్క్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నో చికెన్ బనారస్ లాంటి అనేక రకాల చీరులను అలాగే చిన్న పెద్ద అను తేడా లేకుండా వారివారి అభిరుచులకు అనుగూణంగా కొండపల్లి బొమ్మలు, ఖాదీ మెటీరియల్, చీరలు ప్రత్యేకంగా తయారు చేసిన



గృహోపకరణ వస్తువులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచడంతో రోజు పెద్ద సంఖ్యలో వినియోగదారులు సందర్శించి తమకు అవసరమైన వస్తువులను విక్రయాలు జరుపుతున్నారు. నర్వాహాకులు అలీ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం మేరకు ప్రతీ సంవత్సరం ఇక్కడ హ్యాండ్లూమ్ మేళా ఏర్పాటు చేస్తున్నాము దేశంలోని ఇతర ప్రాంతాల్లో లభ్యమైయే నాణ్యమైన డిజైన్ చీరలు, వస్తువులతో డిసెంబర్ 5 నుండి 21 తేది వరకు ప్రదర్శన ఏర్పాటు చేసి అందుబాటు ధరలు ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలియజేస్తు ఉదయం 11 నుండి రాత్రి 9 గంటల వరకు అవకాశం కల్పించడంతో పాటు అల్ క్రెడిట్ కార్డ్ పేమెంట్ సౌకర్యం అంటుందని తెలిపారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రగతికి పాటుపడాలి

● అవకాశవాద, వారసత్వ రాజకీయాలతోనే దేశానికే ప్రమాదకరం ● నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలోని యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రగతికి పాటుపడాలని నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. అవకాశవాద, వారసత్వ రాజకీయాల తోనే ఈ దేశానికి ప్రమాదకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దేశ ప్రగతి కోసం పాటుపడే ప్రతి యువతీ యువకుడు రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని సూచించారు. నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ యూత్ ప్రెసిడెంట్ నిక్కీ నాన్గహలా, పార్టీ నేషనల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్), అరుణాచల్ మాజీ హోంశాఖ మంత్రి పక్నా బాగే బుధవారం హైదరాబాదు లో పర్యటించగా, వారికి గవ్వల భరత్ నేతృత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, సాంప్రదాయ డప్పు చప్పుల్లతో వారికి బ్రహ్మరథం పట్టారు. రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు నుంచి బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సభకు తీసుకువచ్చారు. ఈ సమావేశం గవ్వల భరత్ నేతృత్వం %శ్రీ%లో జరిగింది. సన్మాన కార్యక్రమం ముగిసిన తర్వాత భరత్ సభికులను ఉద్దేశించి మాట్లాడారు. బడుగు, బలహీనవవర్గాలకు చెందిన తాను నేడు ఇక్కడ నిలబడి, మన తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే యువతతో మాట్లాడటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. యావత్ దేశవ్యాప్తంగా తిరుగులేని నాయకుడిగా పీ.ఏ. సంగ్మా జాతీయ స్థాయిలో ఎదిగారని, అటువంటి మహనీయుడు పెట్టిన పార్టీకి తాను రెండు తెలుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహించడం హర్షణీయం అన్నారు. మహనీయుడు పీ.ఏ సంగ్మా సేవలను స్మరించడానికి మనమందమున్నారని తెలిపారు. ఆయన గిరిజనుల కైనా, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాన్నే అంకితం చేశారన్నారు. వాస్తవానికి ఈ రోజు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమని, మన సమాజంలోని ప్రతి వ్యక్తి గౌరవంగా, న్యాయమైన హక్కుల కోసం నిలబడే రోజు అని గుర్తు చేశారు. అయితే, ఈ సమానత్వం కేవలం మాటల్లో ఆగిపోవద్దన్నారు. ప్రతి మనిషి హక్కులు సాధించే వరకు%ౌ% మనమంతా ఉద్యమం చేయాలని అన్నారు. మార్పు తరంగంగా మారాలని సూచించారు. కాగా, ఈరోజు సమానత్వం ఎందుకింత ముఖ్యమయ్యిందంటే, యువతను భవిష్యత్తు నాయకులుగా కాకుండా కేవలం ఓటు బ్యాంకులుగా దేశంలోని అన్ని పార్టీలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ నేషనల్ పీపుల్స్ పార్టీ ఆ దృష్టికోణాన్ని తిరస్కరిస్తున్నట్టు వివరించారు. విద్యా, వైద్య రంగాల్లో ఫీజుల నియంత్రణ, ఉద్యోగులకు సమయానికి రిటైర్మెంట్, ఆరోగ్య ప్రయోజనాలు, అంగన్వాడీ, ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ భద్రత, పోలీసులకు సముచిత పని గంటలు, రైతులకు అగ్రికేర్ సపోర్ట్ కేంద్రాలు, ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి డీఏ, పీఆర్సీ, మండల స్థాయిలో పేదలకు ఉచిత న్యాయ సలహాల సాయం, కాంట్రాక్ట్ ఉద్యోగుల భద్రత, ప్రైవేట్ ఉద్యోగుల జీతాలు, పని గంటలు, ఒత్తిడి సమస్యల పరిష్కారం కావాల్సిన అవసరం ఉందన్నారు. మేఘలయ సీఎం కాన్రాడ్ సంగ్మా ఒక గొప్ప నేతః గవ్వల భరత్ కుమార్ : మనకి ఒక గొప్ప నాయకుడుగా మేఘలయ సీఎం కాన్రాడ్ సంగ్మా దొరికారని నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్ అన్నారు. ఆయన నిజాయితీ, ధైర్యం, ప్రజల కోసం పనిచేసే మనస్తత్వం మన అందరికీ ఒక గొప్ప ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఎన్నాళ్లు గానో అన్యాయం చూస్తున్నామని, అయితే నేడు మన భవిష్యత్తు కోసం యువతే లేవాలని అన్నారు. ఇది మేలుకొలుపు... నేషనల్ పీపుల్స్ పార్టీతో కలిసి నడిచి... మనకు నిజమైన రాజకీయాలు, నిజమైన మార్పు, నిజమైన నాయకత్వం ప్రారంభమవుతుందన్నారు. యువత కేంద్రీకృత సమాజాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అయితే, మన చుట్టూ సమస్యలు ఎన్నో ఉన్నాయని, కానీ వాటిని చెప్పడానికి యువతకు ఒక వేదిక లేదని... అయితే, ఆ వేదిక నేషనల్ పీపుల్స్ పార్టీ అని గుర్తు చేశారు. మన భవిష్యత్తు మనమే రూపుదిద్దడానికి సిద్ధంగా ఉండాలని . ..ఎందుకంటే – "లేచి నిలబడే సమయం వచ్చిందని%ౌ% మన కోసం మనం సమరం చేసే సమయం వచ్చిందన్నారు. టే, ప్రజలు%ౌ% యువత అన్ని కోణాల్లో ఆలోచించాలన్నారు.

# ఎక్స్‌కాన్ 2025లో జేసీబీ ఇండియా సంచలనం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దక్షిణాసియాలో అతిపెద్ద నిర్మాణ పరికరాల ప్రదర్శనగా గుర్తింపు పొందిన ఎక్స్‌కాన్ 2025లో జేసీబీ ఇండియా సాంకేతిక ప్రగతిని చాటుతూ అత్యాధునిక యంత్రాలు, డిజిటల్ సొల్యూషన్లను ఆవిష్కరించింది. ఈ ప్రదర్శనలో జేసీబీ ఇండియా పదికి పైగా కొత్త ఉత్పత్తులను లాంచ్ చేయగా, వాటిలో ప్రధాన ఆకర్షణగా 52 టన్నుల ఎక్స్కవేటర్ నిలిచింది. ఇది భారత్లో తయారైన అతిపెద్ద ఎక్స్కవేటర్‌గా రికార్డు సాధించింది. ఈ యంత్రాన్ని దేశీయ మార్కెట్టుతో పాటు ప్రపంచ మార్కెట్‌కు కూడా ఎగుమతి చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఎక్స్‌కాన్‌లో జేసీబీ ఇండియా మెరుగైన బ్యాక్‌హో లోడర్లు, 2 నుంచి 5 టన్నుల విభాగంలో కొత్త ఎక్స్కవేటర్ శ్రేణిని కూడా ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేసీబీ ఇండియా సీఈఓ, ఎండీ దీపక్ శెట్టి మాట్లాడుతూ, ఎక్స్‌కాన్ అనేది కేవలం ఎగ్జిబిషన్ మాత్రమే కాదని, కస్టమర్లు, పాలసీ మేకర్లు, కాంట్రాక్టర్లు, ఫైనాన్స్ సంస్థలు, సరఫరాదారులు, టెక్నాలజీ నాయకులు కలిసి పనిచేసే వ్యూహా త్మక వేదిక అని అన్నారు. దీర్ఘకాలిక వ్యాపార అభివృద్ధికి అవసరమైన సహకార ఎకోసిస్టమ్‌ను ఇది రూపొం దిస్తోందని పేర్కొన్నారు. భారతదేశం నుంచి జేసీబీ ప్రస్తుతం 135కిపైగా దేశాలకు య ంత్రాలను ఎగుమతి చేస్తోందని, ఈ ఏడాది దక్షిణాసి యా, ఆఫ్రికా, ఆగ్నేయాసియా ప్రాం తాల నుంచి వచ్చిన కస్టమర్లు కూడా ఎక్స్‌కాన్‌ను సంద ర్శించడం విశేషమన్నారు. మారుతున్న మార్కెట్ అవసరా లను అర్థం చేసుకోవడంతో పాటు, జేసీబీ తాజా సొల్యూషన్లు భారత, అంతర్జాతీయ మౌలిక వసతుల అవసరాలకు ఎలా సరిపోతాయో ఈ ప్రదర్శనలో చూపించగ లుగుతున్నామని తెలిపారు. జేసీబీ ఉత్పత్తి వ్యూహం 'కస్టమర్ ఫస్ట్' సూత్రంపైనే ఆధారపడిందని, ప్రతి యంత్రం తక్కువ నిర్వహణ ఖర్చు, అధిక ఇంధన సామర్థ్యం, మెరుగైన భద్రత, ఆపరేటర్‌కు గరిష్ట సౌలభ్యం కలిగేలా రూపుదిద్దుకుంటుందని వివరించారు. కొత్త విభాగాల్లో ప్రవేశం, ఇంధన సామర్థ్యం పెంపు, ఆపరేటర్ భద్రతకు ప్రాధాన్యం ఇవన్నీ జేసీబీ ఇంజినీరింగ్ డీఎన్ఏలో భాగమేనన్నారు. సస్టైనబులిటీ దిశగా సంస్థ తీసుకుంటున్న చర్యలపై స్పందిస్తూ, 2023లో ఇండస్ట్రీలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఇంజిన్‌తో నడిచే బ్యాక్‌హో లోడర్‌ను జేసీబీ పరిచయం చేసిందని తెలిపారు. ఇది డీజిల్‌కు సమాన పనితీరుతో జీరో కార్బన్ ఎమిషన్లను కలిగి ఉండటం విశేషమన్నారు. గత 15 ఏళ్లలో జేసీబీ చేసిన సాంకేతిక పురోగతుల వల్ల ఇంధన సామర్థ్యం సుమారు 45 శాతం వరకు మెరుగుపడిందని, దీని వల్ల ఆపరేటింగ్ ఖర్చులు తగ్గడమే కాకుండా పర్యావరణంపై ప్రభావం కూడా గణనీయంగా తగ్గిందన్నారు. ఎక్స్‌కాన్ 2025లో జేసీబీ తన హైడ్రోజన్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరిస్తూ హైడ్రోజన్‌తో నడిచే జనరేటర్‌ను కూడా ఆవిష్కరించింది. శుభ్ర ఇంధన పరిష్కారాల వైపు ఇది మరో కీలక అడుగని కంపెనీ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ టెక్నాలజీ వేగంగా స్వీకరించబడుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌కు సిద్ధమైన సస్టైనబుల్ టెక్నాలజీతో దేశ మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడానికి జేసీబీ పూర్తిగా సిద్ధంగా ఉందని దీపక్ శెట్టి అన్నారు. డిజిటలైజేషన్‌లో భాగంగా జేసీబీ ఇండియా 'పార్ట్స్ ఆన్‌లైన్' పోర్టల్‌ను ప్రారంభించింది. ఇది జేసీబీ స్పేర్ పార్ట్స్‌ను సులభంగా కొనుగోలు చేసే ఈ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌గా ఉండగా, కస్టమర్లు పూర్తి పార్ట్స్ క్యాటలాగ్‌ను వీక్షించవచ్చని తెలిపారు. అలాగే నెక్స్ట్ జెనరేషన్ టెలీమాటిక్స్ సొల్యూషన్లను ప్రదర్శించగా, ఇవి రియల్‌టైమ్ ఆపరేషనల్ ఇన్సైట్స్, మెషీన్ పనితీరును మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయని వివరించారు. కొత్తగా ప్రారంభించిన ఆపరేటర్ యాప్, జేసీబీ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా రూపొందించబడిందని, ఇది ముందస్తు పర్యవేక్షణ, నిర్వహణ చేస్తూ డౌన్‌టైమ్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని చెప్పారు. 'దక్ష' పేరుతో ఇప్పటికే పరిచయం చేసిన అత్యాధునిక బ్యాక్‌హో సిమ్యులేటర్ శిక్షణ వ్యయాన్ని తగ్గించడంతో పాటు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ 2026 ప్రారంభంలో ఎక్స్కవేటర్ సిమ్యులేటర్‌ను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 700కుపైగా డీలర్ అవుట్‌లెట్లు, ఐదు ప్రధాన పార్ట్స్ గిడ్డంగులు, 40,000కు పైగా స్పేర్ పార్ట్స్ నిల్వతో జేసీబీ విస్తృత నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. అదనంగా 300కిపైగా సర్వీస్ వ్యాన్లు, 183 పార్ట్స్ వ్యాన్లు, వర్క్‌షాప్ ఆన్ వీల్స్ యూనిట్లు, 6 వేల మంది శిక్షణ పొందిన సర్వీస్ ఇంజినీర్లు, 3,500కుపైగా మొబైల్ సర్వీస్ ఇంజినీర్లతో కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందిస్తోందని సంస్థ వెల్లడించింది.

## దక్షిణ మధ్య రైల్వే తరపున న్యాయవాదుల ప్యానెల్స్ ఏర్పాటు

### ఆసక్తిగల న్యాయవాదుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్,మేజర్ న్యూస్: సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, హైదరాబాద్ అమరావతిలోని సర్క్యూట్ బెంచ్, రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్స్, సికింద్రాబాద్ %ఒ% అమరావతి కొరకై దక్షిణ మధ్య రైల్వే తరపున న్యాయవాదుల ప్యానెల్స్ ఏర్పాటుకై ఆసక్తి , అర్హతగలిగిన న్యాయవాదుల నుండి దరఖాస్తులను దక్షిణ మధ్య రైల్వే ఆహ్వానిస్తోంది. ఈ విషయంలో, అర్హత వివరాలను తెలియజేస్తూ ఎంపానెల్ చేయబడటానికి సిద్ధంగా ఉన్న న్యాయవాదుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేయబడింది. న్యాయవాదుల ప్రయోజనం కోసం సంబంధిత బార్ అసోసియేషన్ల నోటీసు బోర్డులలో ఈ నోటిఫికేషన్‌ను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయాలని బార్ అసోసియేషన్లకు సూచించడమైనది. ఇందుకు సంబందించిన నమూనా దరఖాస్తు, వివరణాత్మక నోటిఫికేషన్ దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో కూడా అందుబాటులో ఉంచబడ్డాయి. ఆసక్తిగల న్యాయవాదులు తమ దరఖాస్తులను జనవరి 9 , 2026న లేదా అంతకు ముందు సికింద్రాబాద్, రైల్ నిలయంలోని 3వ అంతస్తులోనున్న డి.జి.ఎం/లా కార్యాలయానికి అందజేయవచ్చు లేదా ra.catrct.scr@gmail.comకు మెయిల్ ద్వారా పంపవచ్చు.

# హిందీ పాటలు



మహ్మద్ నజీర్ మీర్జా /యాదగిరి/ నియామత్ ఉల్లా ఖాన్/ నూర్ మారియా /ఇజాయతలి/ ఆర్ ఎల్ మహ్మద్..తదితరులు మధురంగా హిందీ పాటలు ఆలపించారు. ఈ పాటలు పరిమళం త్యాగరాయ గానసభలో పల్లవించాయి: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## బీసీ బిడ్డ ఆత్మ బలిదాన త్యాగాన్ని కించపరిచిన యూట్యూబ్ చానళ్లపై ఫిర్యాదు

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఐదు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు బీసీ బిడ్డ ఆత్మ బలిదాన త్యాగాన్ని కించపరిచిన యూట్యూబ్ చానళ్లు యజమానుల పైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్ గారు , తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ గారు, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భీమగొని మహేష్ గౌడ్ గారు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆలే వీరభద్రం గారు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు అంజన్ కుమార్ యాదవ్ గారు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఎల్బీనగర్, వనస్థలి పురం, హయత్ నగర్, నాగోల్, సరూర్ నగర్, మీర్ పేట్పో పోలీస్ స్టేషన్లలో వారి వారి చానళ్లు పైన ఫిర్యాదులు చేశారు.

# ఎమ్మెల్సీ కవిత నీ గుట్టు విప్పితే ఆత్మహత్య చేసుకుంటావు

- బంగారం షాపులో నీ వసూల్ గురించి ఎవరికి తెలియదు
- నీ భర్త వేలకోట్ల భూకుంభకోణానికి పాల్పడ్డాడు
- మాజీ మంత్రి హరీష్ రావును పార్టీ నుండి పంపించే యత్నం
- కేటీఆర్‌ను జైలుకు పంపించి పార్టీ కబ్జా చేయాలని చూస్తున్నావు
- నేను ఉద్యమం చేయకపోయినా ప్రజా ఆదరణతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన ఆరోపణలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమంలో తాను పాల్గొనలేకపోయినా ప్రజా ఆదరణతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రజతెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కామెంట్స్ పై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎమ్మెల్సీ కవిత వాస్తవపు ఆరోపణలు చేశారని విమర్శించారు. కవిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖండించారు. తెలంగాణాలో తిరిగేందుకు ఏం హక్కు ఉందని ప్రశ్నించారు ఢిల్లీలో అప్పటి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను నాశనం చేశావ్ అని అన్నారు. చివరికి ఇంట్లో కుక్క పేరు కూడా విస్కీ అని పెట్టుకున్నావ్ తను నీకేమైనా సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహాయంతో కేటీఆర్ ను జైలుకు పంపించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి రాష్ట్రాన్ని దోచుకోవాలి అని కవిత ప్రయత్నిస్తుందన్నారు. ఇక్కడ కేసీఆర్, కేటీఆర్ లను నాశనం చేయాలని చూస్తున్నావన్నారు. పదేళ్ళలో కవితకు బీసీలు గుర్తుకు రాలేదు పార్టీ నుండి బహిష్కరించగానే బీసీ వాదాన్ని ఎత్తుకొని ఊరేగుతుందన్నారు.కేవలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి, ఎవరిని కాపాడుతున్నావ్ అని ప్రశ్నించారు.నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తే, నీ చిట్టా మొత్తం బయట పెడతానన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ లోని 20,21 సర్వే నంబర్ లో నీ భర్తకు స్థలం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. పదేళ్ళలో జాగృతి పేరుతో బంగారు బతుకమ్మ పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంది, హైదరాబాద్ ఎమ్మెల్యేలు దొంగలు అంటున్నావు, నువ్వు ఏమైనా సొక్కమైన దానివా అని ప్రశ్నించారు. లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లిందా నువ్వా మేమా అని ఎదురు సవాల్ విసిరారు.గతంలో తండ్రిని అడ్డం పెట్టుకొని సంపాదించావు, ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడ్డం పెట్టుకొని సంపాదిస్తున్నావు అయితే దీనిని రేవంత్ రెడ్డి గమనించాలని సూచించారు. హైదర్ నగర్ లోని 163 సర్వే నంబర్ లో స్థలాన్ని పేదల కొరకు రెగ్యులరైజ్ చేయటానికి అడ్డంపడింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. చిత్త శుద్ధి ఉంటే, కేసీఆర్ బిడ్డ అయ్యి ఉంటే డైరెక్ట్ గా స్పీకర్ ను కలిసి ఎమ్మెల్సీ రాజీనామా చేసిన పదవికి ఆమోదించుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటైన కూకట్‌పల్లిలో రోడ్ల విస్తరణ, తాగునీటి సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనలో చేసిన కృషిని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. వరుసగా ఎన్నికలలో ప్రజల మద్దతు పొంది విజయం సాధించడమే నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం. ఏమాత్రం అవినీతి నన్ను ప్రజలు ఆయనను ఎప్పుడో తిరస్కరించి ఉండేవారు. ప్రజా మద్దతు ముందు కవిత నిందలు నిలబడవని అన్నారు. పార్లమెంటు సభ్యురాలిగా లేదా ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు, మీ నియోజకవర్గంలో ఎన్ని రోజులు ప్రజలకు అందుబాటులో ఉన్నారు? మాధవరం కృష్ణారావుగా వీధుల్లో నడిచి పనిచేస్తే, మీరు కేవలం ఢిల్లీ గుమ్మంలో నిలబడి రాజకీయం చేశారు. నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం ఆపి, ప్రజా సేవకు అంకితమైన నాయకులపై బురద జల్లడం మానుకోండి అని హితవు పలికారు అమెరికా నుండి దోచుకొని తినటానికి వచ్చింది నువ్వు, అధికారంలో ఉన్న కాంగ్రెస్ గురించి మాట్లాడకుండా, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేసుకుని మాట్లాడుతున్నావ్ అన్నారు. హైదరాబాద్ నగరంలో నువ్వు చేసిన కబ్జాల పై పోరాటం చేస్తాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ కవితకు హెచ్చరించారు.

## చిత్రపురి కాలనీ: రూ. 400 కోట్ల ప్రాజెక్టు పూర్తి చేసి, సమస్యలు తీరుస్తాం

- 111 కోట్ల అడ్వాన్స్ ఇచ్చాంబీ అప్పు తీర్చడానికి చదలవాడ వద్దే తీసుకున్నాం
- “నిజమైన సినీ కార్మికులకు 90% రిజిస్ట్రేషన్లు చేశాం”
- మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు: చిత్రపురి కాలనీ ఆర్థిక లావాదేవీలపై
- మాజీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్రపురి కాలనీ అభివృద్ధి, ఆర్థిక వ్యవహారాలు, మరియు ప్రస్తుత సమస్యలపై వివరణ ఇచ్చారు. కాలనీలో సుమారు 4,500 కుటుంబాలు నివసిస్తున్నాయని ఆయన తెలిపారు.

**కమిటీ పదవీకాలం ముగింపు:** బుధవారంతో తమ కమిటీ పదవీకాలం ముగిసిందని వల్లభనేని అనిల్ తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం ఎన్నో వడిదుడుకుల మధ్య తమ కమిటీ గెలుపొందిందని ఆయన గుర్తు చేసుకున్నారు.

**ఆర్థిక మరియు అభివృద్ధి అంశాలు:** అప్పులు: బ్యాంకులో ఉన్న అప్పు తీర్చడానికి చేదాలవడ అనే వ్యక్తి వద్ద అప్పు తీసుకొని తీర్చడం జరిగిందని తెలిపారు. ఈ అప్పును కో-ఆపరేటివ్ రూల్స్ ప్రకారం తీసుకున్నామని వివరించారు. అడ్వాన్స్: కాలనీకి రూ. 111 కోట్ల అడ్వాన్స్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. నీటి సమస్య పరిష్కారం: ఐదు సంవత్సరాలుగా చిత్రపురి కాలనీలో నీటి సమస్య లేకుండా ముందుకు తీసుకెళ్లగలిగామని తెలిపారు. డూప్లెక్స్/రో హౌస్‌లు: డూప్లెక్స్ మరియు రో హౌస్‌ల మీద అమౌంట్ పెంచి పనులు పూర్తి చేశామని చెప్పారు.

పెండింగ్ ప్రాజెక్టు: చేదాలవడ అప్పు తీర్చాలంటే రూ. 400 కోట్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని, తమ ప్యానల్‌ను గెలిపిస్తే ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రిఫండ్: దాదాపు రూ. 80 కోట్లు రిఫండ్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు.

**రిజిస్ట్రేషన్లు %ఉ% ఆరోపణలు:** రిజిస్ట్రేషన్ల పూర్తి: తాము 1,500 మందికి రిజిస్ట్రేషన్ చేశామని, 2023లో రిజిస్ట్రేషన్ ఆగిపోయినా, డబ్బులు తీసుకుని వచ్చి పనులు పూర్తి చేశామని వివరించారు. తప్పుడు ప్రచారం: 336 రిజిస్ట్రేషన్లు డబుల్ రిజిస్ట్రేషన్లు చేశామని తప్పుగా ప్రచారం చేస్తున్నారని, 336 రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఆధార్ కాపీలను కోర్టు ఇచ్చిందని తెలిపారు. సినీ కార్మికులకు ప్రాధాన్యం: తాము 90 శాతం నిజమైన సినీ కార్మికులకే రిజిస్ట్రేషన్ చేశామని, సినీ కార్మికులు కాని వారికి ప్లాట్‌ను తీసివేసి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందని, దీనిపై కొంతమంది ప్రశ్నిస్తున్నారని వివరించారు. ఠాగూర్ ఇష్యూ: ఠాగూర్ అనే వ్యక్తి రో హౌస్‌కు డబ్బులు కట్టారని తెలిపారు. ఎఫ్ఐఆర్ లు: తనపై కేవలం 16 ఎఫ్ఐఆర్ మాత్రమే అయ్యాయని, అవి కూడా 2023-2024 లో మాత్రమే నమోదయ్యాయని అనిల్ పేర్కొన్నారు.

**ఎన్నికల అభ్యర్థన:** ప్రజలకు వినతి: చిత్రపురి కాలనీ అభివృద్ధి కోసం ఎవరు పాటుపడతారో వారిని ఎన్నుకోవాలని ఆయన కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. హామీలు: తమ ప్యానల్‌ను గెలిపిస్తే ఏంఐజి, ఎల్ఐజీ లో ఉన్న సమస్యలు అన్నింటిని తీరుస్తామని హామీ ఇచ్చారు. వేచి ఉన్న సినీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, వారికి న్యాయం చేస్తామని తెలిపారు. వ్యక్తిగత దూషణలు: కొంతమంది తనపై వ్యక్తిగతంగా కూడా దూషణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం లో అధ్యక్షులు: వల్లభనేని అనిల్ కుమార్, సెక్రెటరీ: పి.ఎస్.ఎన్. దొర. కమిటీ సభ్యులు: టి. లలిత,, కొంగర రామకృష్ణ ప్రసాద్, అలహరి, బత్తుల రఘు, వేణుగోపాలరావు, డి. రమేష్ బాబు, అనిత నిమ్మగడ్డ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనకు పింకాథాన్-జైడస్ భాగస్వామ్యం




ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : దేశవ్యాప్తంగా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో భారతదేశంలోని అతిపెద్ద మహిళల రన్ పింకాథాన్, గ్లోబల్ హెల్త్‌కేర్ సంస్థ జైడస్ లైఫ్‌సైన్సెస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో 6వ పింకాథాన్ ఎడిషన్‌ను హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఫిబ్రవరి 15, 2026న పీపుల్స్ ప్లాజాలో జరిగే ఈ రన్‌కు ‘ఇన్విన్సిబుల్ ఉమెన్’ అనే వినూత్న కాన్సెప్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. పార్క్ హయట్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ వివరాలను వెల్లడించారు. మహిళల్లో ఫిట్‌నెస్, కమ్యూనిటీ స్పిరిట్, ప్రివెంటివ్ హెల్త్‌పై అవగాహన పెంచడమే పింకాథాన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. 3 కిలోమీటర్ల కమ్యూనిటీ రన్ నుంచి 100 కిలోమీటర్ల అల్ట్రా రన్స్ వరకు విభిన్న కేటగిరీలతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. 2012లో ముంబైలో మిలింద్ సోమన్ ప్రారంభించిన పింకాథాన్, క్రీడ ద్వారా మహిళలను శక్తివంతం చేసే ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ఇప్పటివరకు ఐదు లక్షలకుపైగా మహిళలను కలుపుకొని, వేల మందికి ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన క్యాన్సర్ రోగుల కోసం కోట్ల రూపాయల విరాళాలను సమకూర్చింది. జైడస్ యొక్క ‘ప్రివెంటివ్-ఫస్ట్’ విధానం పింకాథాన్ లక్ష్యాలతో సరిపోలుతుందని నిర్వాహకులు తెలిపారు. 2025 26 సీజన్ ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ నగరాల్లో కొనసాగనుంది. హైదరాబాద్ ఎడిషన్‌లో ప్రత్యేక ‘మాస్కాట్స్’ను పరిచయం చేశారు. 100 కిలోమీటర్ల విభాగానికి పూనమ్ మెట్టా, 75 కిలోమీటర్లకు దేవ్యాని హల్దర్, 50 కిలోమీటర్లకు లీనా రాయ్, 10 కిలోమీటర్లకు దృష్టిహీనురాలు మార్థాకి అనిత, లైఫ్లాంగ్ 5 కిలోమీటర్లకు క్యాన్సర్‌ను జయించిన సరితా సర్కార్, 3 కిలోమీటర్లకు బేబీ వేరింగ్ మదర్ ప్రీతి ఖన్నా ప్రతినిధులుగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా మిలింద్ సోమన్ మాట్లాడుతూ పింకాథాన్ మహిళలు తమ ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇస్తూ జరుపుకునే సంబరమని అన్నారు. జైడస్ భాగస్వామ్యంతో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనను మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు అవకాశం కలిగిందన్నారు. ఇన్విన్సిబుల్ ఉమెన్ ఉద్యమ స్థాపకురాలు అంకిత కొన్వర్ మాట్లాడుతూ, మహిళలు తమ సామర్థ్యానికి మించిన లక్ష్యాలను ఛేదించగలరనే విశ్వాసాన్ని ఈ ఉద్యమం పెంపొందిస్తోందన్నారు. సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ మోహన వంసీ మాట్లాడుతూ, బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు చాలా ఆలస్య దశలోనే గుర్తించబడుతున్నాయని, నెలకు ఒకసారి మూడు నిమిషాల స్వీయ పరీక్ష అనేక ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. జైడస్ మేనేజింగ్ డైరెక్టర్ డా. శర్విల్ పటేల్ మాట్లాడుతూ, ‘మూడు నిమిషాల స్వీయ పరిశీలన’ జీవితాంతం రక్షణ కల్పించగలదని, ఈ సందేశాన్ని ప్రతి మహిళకు చేరవేయడమే తమ లక్ష్యమని చెప్పారు. జైడస్ టైటిల్ పార్ట్‌నర్‌గా, హెల్తీ మాస్టర్, లోటస్ హెర్బల్స్, లైఫ్లాంగ్, సిరోనా, ఫుజిఫిల్మ్, పార్క్ హయట్ తదితర సంస్థలు ఈ కార్యక్రమానికి మద్దతు అందిస్తున్నాయి. పింకాథాన్%-%2026 హైదరాబాద్ రన్ మహిళల ఆరోగ్యం, అవగాహన, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## హర్ష టొయోట మెగా ఎక్స్ చేంజ్ కార్నిల్ ప్రారంభం




హయత్? నగర్?, మేజర్? న్యూస్?%-% హయత్ నగర్ మండల్ ఆఫీస్ ఆవరణలో హర్షా టయోటా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ష టొయోట మెగా ఎక్స్? చేంజ్? కార్నిల్? ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హర్షా టయోటా సంస్థ అధికారులు, సిబ్బంది,బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు ఈట్టబోయిన నర్సింహా,ఎర్ర శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు ప్రేమ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు అఖిలేష్, ఉపాధ్యక్షులు ప్రణవ్ ఇతర నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో నాన్-సర్జికల్ రేడియో సర్జరీతో భారీ బ్రెయిన్ ఏవీఎం,విజయవంతంగా చికిత్స



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైటెక్ సిటీలోని మెడికవర? క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో 31 ఏళ్ల సోమాలియాకు చెందిన పురుష రోగిలో ఉన్న పెద్ద క్లిష్టమైన మెదడు ఆర్టిరియోవీనస్ మాల్ఫార్మేషన్ ను ఆధునిక స్టీరియోటాక్టిక్ రేడియోసర్జరీ, సాంకేతికతతో విజయవంతంగా చికిత్స చేశారు.న్యూరోసర్జన్స్ రేడియేషన్ ఆంకాలజీ నిపుణులతో కూడిన బృందం ఈ కేసును సమగ్రంగా నిర్వహించింది. దాదాపు ఏడాది పాటు రోగికి నిరంతర తలనొప్పులు, ఆకస్మిక అటాకులు (సీజ్లు) రావడం జరిగింది. 25%-%45 ఏళ్ల వయసుగల మహిళలు ఇలాంటి లక్షణాలను తరచుగా ఒత్తిడి లేదా హార్మోన్ల మార్పులకు సంబంధించినవిగా నిర్లక్ష్యం చేస్తారనే విషయాన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారత్‌లో ప్రతి లక్ష మందిలో 1%-%2 మందికి గుర్తించబడతాయి, వీరిలో సుమారు 40% మంది మొదటిసారి సీజర్లతోనే డాక్టర్‌ను సంప్రదిస్తారు. గ్రామీణ మరియు అర్ధ నగర ప్రాంతాల్లో నిపుణుల లభ్యత తక్కువగా ఉండటం కూడా నిర్ధారణ ఆలస్యానికి కారణమవుతోంది. ఏంఆర్ఐ పరీక్షలో రోగి మెదడులో ఎడమ టెంపరో%-%పారియేటల్ ప్రాంతంలో 5.5 సెం.మీ పరిమాణంలో ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతంలో శస్త్రచికిత్స చేయడం మాట, జ్ఞాపకశక్తి, కదలికలపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. రోగి కూడా ఓపెన్ సర్జరీకి ఆసక్తి చూపకపోవడంతో, అత్యంత సురక్షితమైన ఖచ్చితమైన చికిత్సా విధానమైన ఎస్ఆర్ఎస్ ను టీమ్ ఎంపిక చేసింది. 2025 అక్టోబర్‌లో రోగికి 5 సెషన్లలో 30 జివై రేడియేషన్ చికిత్స అందించారు.చికిత్స అనంతరం రోగి తలనొప్పులు, సీజర్లు గణనీయంగా తగ్గాయని, తాను మళ్లీ సాధారణ జీవన శైలిని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.“తలనొప్పులు, తల తిరగడం, సీజర్లు వంటి లక్షణాలను చాలామంది ప్రత్యేకించి పనిచేసే మహిళలుఒత్తిడి, అలసటగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. ఈ కేసు, ప్రారంభ దశలో న్యూరాలజికల్ పరీక్ష ఎంత ముఖ్యమో స్పష్టంగా చూపుతోందని మెడికవర? క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, హైటెక్ సిటీ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. కవిత వాసిరెడ్డి తెలిపారు.ఆమె ఇంకా మాట్లాడుతూ, “స్టీరియోటాక్టిక్ రేడియోసర్జరీ ఎస్ఆర్ఎస్ వంటి ఆధునిక సాంకేతికతలతో ఇప్పుడు క్లిష్టమైన మెదడు సంబంధిత వ్యాధులను సురక్షితంగా, సమర్థవంతంగా, శస్త్రచికిత్స లేకుండానే చికిత్స చేయగలుగుతున్నాం. దీర్ఘకాలిక తలనొప్పులు లేదా స్పష్టమైన కారణం లేని న్యూరాలజికల్ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రారంభ దశలోనే నిర్ధారణ, ఆధునిక చికిత్సా అవకాశాలు జీవన ప్రమాణాలను గణనీయం గా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ-డా. రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్,మేజర్‌న్యూస్ః 60 ఏళ్ళ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష... నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రాణం పోసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత శ్రీమతి సోనియాగాంధీఅని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జాతీయ కో-ఆర్డినేటర్ డా. పి.వి. రవి శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీమతి సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్రగడ్డ డివిజన్‌లోని రాజీవ్‌నగర్‌లో పి.సి.సి.ప్రధాన కార్యదర్శి కె. రామ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. పి.వి. రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీమతి సోనియాగాంధీ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు భరత్‌కుమార్,నాగరాజు,సుభాష్, కిరణ్‌కుమార్,సంజీవరావు,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన సదస్సు

**- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు - పలువురి అనుమానాలను నివృత్తి చేసిన ఎన్నికల అధికారులు**



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 10) : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటి చేస్తున్న సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల అధికారులు బుధవారం మండల కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదులుగా మండల ఎన్నికల ప్రత్యేక అధికారి, తహసీల్దారు సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సీఐ అశోక్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం పోటి చేసే అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టన, భయపెట్టిన, లేదా మద్యం, డబ్బు ఆశ చూపినట్లు తమ దృష్టికి వస్తే సదరు అభ్యర్థుల పై చర్యలు తీసుకుంటామన్నారు. పోటిలో ఉన్న అభ్యర్థి మనోభావాలు దెబ్బతినేలా వ్యక్తిగతంగానైనా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రూ. 1,50,000, వార్డు మెంబర్ అభ్యర్థి రూ. 30వేలు బ్యాంకు అకౌంట్ ద్వారా ఖర్చు పెట్టాలన్నారు. ఖర్చు పెట్టిన వివరాలను బిల్లులతో సహా ఎన్నికల అధికారులకు సమర్పించాలన్నారు. ఒకే అభ్యర్థులు గెలిచాక ఖర్చుల వివరాలు సమర్పించకుంటే వారి ఎన్నికను రద్దు చేస్తారన్నారు. ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకే ప్రచారం నిర్వహించాలని సూచించారు. సర్పంచ్ అభ్యర్థికి మాత్రమే వాహన అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ బూత్ లో ఏజెంట్లుగా ఉండేవారు ఎన్నికకు ఒక రోజు ముందే అనుమతి పత్రాలు పొందాలన్నారు.అలాగే బూత్ ఏజెంట్ కచ్చితంగా అదేవార్డుకు చెందిన ఓటరై ఉండాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి అన్ని వార్డుల్లో తన తరపున ఏజెంట్ ను ఏర్పాటు చేసుకొవచ్చు అన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అభ్యర్థులు సంయమనం పాటించాలని సూచించారు.గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు తీసుకోవాలంటే తప్పని సరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీస్ వారితో సహకరిస్తేనే ఎన్నికలు సజావుగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిద క్లష్టర్ల రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

**పులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో,,, ఓటు చోరీపై సంతకాల సేకరణ**



చార్మినార్, మేజర్ న్యూస్: ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బహదూర్పుర నియోజకవర్గం నుండి “ వోట్ చోర్ - గద్ది చోడ్ “ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం నుండి 3666 సేకరించిన సంతకా ప్రతిలను బుధవారంనాడు గాంధీ భావాన్ లో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైఫుల్లాహ్ కు బహదూర్పురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పులిపాటి రాజేశ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బహదూర్పురం నియోజకవర్గం లో వోట్ చోరీ కార్యక్రమానికి సహకరించిన డివిజన్ అధ్యక్షులకి, బ్లాక్ అధ్యక్షులకి, కాంగ్రెస్ నాయకులందరికి పులిపాటి రాజేశ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్పంచ్‌గా గెలిపించండి మీకోసం కష్టపడతా

**-బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి -సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః ముడిమ్యాల గ్రామ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తానని, గ్రామాభివృద్ధి కోసం ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ముడిమ్యాల గ్రామ ప్రజలకు నా జీవితం అంకితమని, సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తానన్నారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే సహకారంతో అధిక నిధులు మంజూరు చేయించి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌లు, వీధి దీపాలు, యువతకు క్రీడలో, ఉపాధి అవకాశాల్లో ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. గ్రామంలో అవసరమైనప్పుడు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని తెలిపారు. నన్ను ఆశీర్వాదించి ఓటు వేస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముడిమ్యాల గ్రామంలో 20వరకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని, తనను సర్పంచ్‌గా గెలిపిస్తే మరో 30వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత నాది అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతానని తెలిపారు.వృద్దులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. ఈప్రచారంలో ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ హరిఫ్ మియా, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె సుదర్శన్‌రెడ్డి, మల్గాని సత్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పాటల భానోదయం!!



శ్రీ భానోదయ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో సిటీ కల్చరల్ సెంటర్లో పాడుకుందాంరా(86) కార్యక్రమం సందడిగా సాగింది. సన్నిధానం భానుమూర్తి ఆధ్వర్యంలో ఈ పండుగ జరిగింది.డి. నాగేందర్ ఎస్.దేవేందర్ గౌడ్ సౌభాగ్య లక్ష్మి మల్లాది ఉషా కట్టా మంజులత / కావ్య/ ప్రగతి/స్మిత/ రజనీ గౌడ్/ శేషు/ సరోజా/ రాకేష్/ జార్జ్/ రమేష్/అరవింద్/ చందర్. .పాటలను పాడారు

**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## కాంగ్రెస్ నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): కాంగ్రెస్ ప్రభుత్వంలో టీపీసీసీ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి అన్నారు. కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామ పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీనునాయక్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు మద్దతుగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.